ఖాతాదారులు మెరుగైన సేవలు వినియోగించుకోవాలి

నవతెలంగాణ -హాలియా



ఖాతాదారుల మెరుగైన సేవలు ఉపయోగించుకోవాలని హాలియా పోచంపల్లి బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ వి. ఎస్ కుమార్ కాసర్ల అన్నారు. మంగళవారం బ్రాంచ్ లో నిర్వహించిన ఖాతాదారుల సమావేశం లో అయన మాట్లాడుతూ బ్యాంక్ లో డిపాజిట్, లాకార్లు, రుణాలు, వంటి సదుపాయాలు వినియోగించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీం లు వినియోగించుకోవాలన్నారు.వివిధ రకాల డిపాజిట్ ల మీద అన్ని బ్యాంకు లకన్నా ఎక్కువ వడ్డీ రేట్లు ఉన్నాయ్ అని ఖాతాదారులు వినియోగించు కోవాలన్నారు. సమావేశం లో బ్యాంక్ ఆడిటర్ జంగయ్య, సిబ్బంది మోహన చారి, రవీందర్ రెడ్డి, వెంకన్న, పవన్, శాహీన్, బాలు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- నకిరేకల్



జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా మండలంలోని నోముల చెరువు సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా అడక్ కమిటీ చిప్ ప్రమోటర్ సొసైటీ అధ్యక్షుడు కనుకు వెంకటనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. మత్స్యకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు .ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దాసరి బిక్షపతి, కార్యదర్శి నిదుర రమేష్, డైరెక్టర్లు దేశకాని వేణు కుమార్ ,చెవ్వ పెద్ద వెంకన్న , చెవ్వ నాగరాజు, ప్రణీత్ కుమార్, సభ్యులు ప్రవీణ్ కుమార్, దామచర్ల రాములు, నూకల లింగయ్య, నిదుర సైదులు, పెద్ది శ్రీరాములు, మర్రి సైదులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి



మిర్యాలగూడలో



తిప్పర్తిలో..



నల్లగొండలో..

నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని సీఐ టీయూ జిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కొత్త కార్మికుల చట్టాలను రద్దు చేయాలన్నారు. .సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి సత్యనారాయణ రావు,లక్ష్మీనారాయణ, భవాండ్ల పాండు, హమాలీ నాయకులు జన్నయ్య వల్లభరావు, గాలయ్య, జోసెఫ్ టౌన్ కమిటి సభ్యులు పల్లాభిక్షం, రామారావు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మందరాజు, గోవర్ధన్, భవన నిర్మాణ కార్మికుడు బొంగరాల వెంకటయ్య, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు జన్నయ్య, క్లాత్ మర్చంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు దేవయ్య పాల్గొన్నారు.

పెద్దవూర : కనీస వేతన చట్టం ప్రకారం రూ.26వేల వేతనం అమలు చేయాలని బుధవారం సీఐటీయు ఆధ్వర్యంలో తహసీల్దార్ సరోజ పావనికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలోగా సీఐటీ యు జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే. భషీర్ ,చిమట పాపయ్య, చిలుముల దుర్గయ్య, వూరే ప్రభాకర్, అంజి, వంశీ, రామకృష్ణ, సత్యనారాయణ, వెంకటమ్మ, సత్తెమ్మ, శ్రీను పాల్గొన్నారు.

శాలిగౌరారం:తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలో ధర్నా, ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆశా వర్కర్స్ పెడరేషన్ శాలిగౌరారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బల్లెం నవనీత, రేణుక, ఉపాధ్యక్షురాలు సైదమ్మ, కార్యవర్గ సభ్యురాల్లు బి.లక్ష్మి, మాదవమ్మ,సైదమ్మ, పార్వతమ్మ,జ్యోతి, మాధవి, కవిత వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అనంతరం మండల ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ సూర్య శిల్ప కు తమ డిమాండ్ల వినతి పత్రాన్ని అందజేశారు.

మునుగోడు : గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు కనీస వేతనం 26 వేలు అందించాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల జెండాతో నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో గొల్ల కురుమల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ , గ్రామపంచాయతీ కార్మికులు రెడ్డి మల్ల యాదగిరి , ఎర్ర అరుణ , పెద్దమ్మ , నీలా అండాలు , లక్ష్మమ్మ , మంగమ్మ , శంకర్, యాదమ్మ , పద్మ , ఏంకులు , ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో..

నల్గొండ కలెక్టరేట్ : ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణనను ఆపాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ డిమాండ్ చేశారు.. బుధవారం తిప్పర్తి మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు మార్కెట్ యార్డ్ నుండి తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మంత్రాల మంగమ్మ, పాలడుగు చంద్రయ్య, టీ. పార్వతమ్మ, నరల వెంకన్న, శ్రీనివాసచారి, నరసింహ, పరమేష్, రాజేశ్వరి, నాగమ్మ, దానమ్మ, పుష్ప, నీలమ్మ, భిక్షం, సత్తయ్య, కాసాని సైదులు, రమేష్, ఇమామ్, పద్మ, సైదమ్మ, వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో

నల్లగొండలో..

రాబోయే పార్లమెంట్ సమావేశాలలో కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సీఐటీయూ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాకేంద్రంలోని భాస్కర్ టాకీస్ అడ్డా ప్రదేశంలో జూలై 10 కార్మికుల కోరికల దినం సందర్భంగా కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు సాగర్ల మల్లయ్య, ఉంగరాల సైదులు, కాసర్ల సైదులు, నామ సైదులు, కస్పరాజు రాములు, ఇస్లావత్ బుజ్జి, ఐతరాజు రామచంద్రయ్య, ఎండి. సలీం, బొంగరాల అంజయ్య, రాజయ్య, యాదయ్య, శ్రీను, లవయ్య, రూప, కమల, శారద, విజయ, నాగయ్య, నార్ల కంటి రాములు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఆధ్వర్యంలో

అంగన్వాడి ఉద్యోగులను 65 సంవత్సరాల పూర్తయిన వారికి అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి డిమాండ్ చేశారు.బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ఆఫీసు ఎదుట నిరసన తెలిపారు. అనంతరం సూపరింటెండెంట్ బాసిత్ కు వినతి పత్రం అందజేశారు. .ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు అద్దంకి నర్సింహ, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి. సరిత, ప్రధాన కార్యదర్శి కే. సముద్రమ్మ, కే. సునంద, అనిత, మణిరూప, ప్రమీల, ప్రకృతాంబ, రత్న, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



కేతెపల్లిలో

కేతపల్లి : కార్మికుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తలు మండల వైద్యాధికారి డాక్టర్ అర్చన కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఆది మల్ల సుధీర్ , ఆశా కార్యకర్తలు లక్ష్మి ,చంద్రకళ, ఆది లక్ష్మి ,సునీత ,శోభ , తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : ఆశ వర్కర్ల హామీలను అమలు చేయాలని సిబిటియు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రొండి శ్రీనివాస్, వడ్డగాని సైదులు ,కోడిరెక్క వెంకన్న, పుట్టల విఘ్నేశ్వరి ,ఆశ వర్కర్లు రాధిక, ఝాన్సీ, రేణుక ,సుజాత, రజిత, కౌసల్య ,కవిత, దేవమని, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారంలో



మునుగోడులో



వేములపల్లి

అంగన్వాడీ కేంద్రాల్లో ...
అందని పౌష్టికాహారం

చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ఏర్పాటుచేసిన అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం కరువైంది. ఒక్కొక్క కేంద్రంలో పప్పు అయిపోయి నెల రోజులు గడుస్తున్నా నేటికీ సరఫరా కాలేదు. గుడ్లు కూడా సరఫరా కానీ పరిస్థితి ఉంది. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు ఇచ్చే గుడ్లు అయిపోయాయి. రెగ్యులర్ గా కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కూడా గుడ్లు ఇచ్చే పరిస్థితి లేదు. పప్పు అయిపోవడంతో ఆయా కేంద్రాల్లో కిచిడి, పులిహోరతో నెట్టుకొస్తున్నారు.

- సరఫరాకాని పప్పు, చిన్నారులకు ఇవ్వని గుడ్లు
- కేంద్రాల నిర్వహణపై కొరవడిన పర్యవేక్షణ

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మండలంలో మొత్తం 48 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి బుధవారం మండలంలోని నోముల, పాలెం, నకిరేకల్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను నవ తెలంగాణ సందర్శించింది. పాలెం అంగన్వాడీ కేంద్రంలో ఈ నెల నాలుగో తేదీ నుండి పప్పు లేదు. 9వ తేదీ నుండి గుడ్లు లేవు. ఈ కేంద్రానికి ఆయా లేదు. రెండు సంవత్సరాలుగా ఆయా లేకపోవడంతో అంగన్వాడి టీచర్ ఇంటింటికి తిరిగి చిన్నారులను కేంద్రాలకు తీసుకొచ్చి వంట చేసి చదువు చెప్పడం భారంగా మారిందని ఆ కేంద్రం టీచర్ వంటేపాక మంగ వాపోయింది. పాలెం ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న టేకులగూడెం అంగన్వాడీ కేంద్రంలో 13 మంది చిన్నారులకు ఐదుగురు చిన్నారులు హాజరయ్యారు. గుడ్ల సరఫరా లేదు. పది రోజుల నుండి పప్పు లేకపోవడంతో కిచిడి, పులిహోరతో నెట్టుకొస్తున్నారు. మండలంలోని నోముల గ్రామంలో 2వ అంగన్వాడీ కేంద్రంలో 13 మంది చిన్నారులకు పదిమంది హాజరయ్యారు. పప్పు, గుడ్లు సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు అంగన్వాడి టీచర్ సరిత పేర్కొంది. ఒకటవ అంగన్వాడి కేంద్రంలో పప్పు జూన్ 4వ తేదీ నుండి అయిపోయింది. గుడ్లు ఈనెల 8వ తేదీ నుండి లేవు. ఈ నాలుగు అంగన్వాడీ కేంద్రాలే కాకుండా మండలంలోని మరో కొన్ని అంగన్వాడీ కేంద్రాలను నవ తెలంగాణ సందర్శించింది. ఏ కేంద్రంలో చూసిన పప్పు నెల రోజులుగా అయిపోయిన పరిస్థితి ఉంది. గుడ్లు సరఫరా పది రోజుల నుండి నిలిచిపోయింది.



పాలెం అంగన్వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న చిన్నారులు

కేంద్రాల నిర్వహణపై కొరబడిన పర్యవేక్షణ

మండలంలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై పర్యవేక్షణ కొరవడింది. మండలంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. మండల వ్యాప్తంగా 11 ఆయా పోస్టులు, ఒక టీచర్ పోస్టు ఖాళీగా ఉంది. ఆయాలు లేని కేంద్రాలలో నిర్వహణను అంగన్వాడీ టీచర్లే మొత్తంగా చూసుకోవాల్సిన పరిస్థితి ఉంది. కొన్ని కేంద్రాలలో ఆయాలు, మరికొన్ని కేంద్రాలలో టీచర్లు వంతుల వారిగా విధులు నిర్వహిస్తున్నారన్న పుకార్లు షికారు చేస్తున్నాయి. అంగన్వాడి కేంద్రాలకు టీచర్లు సమయానికి అనుకూలంగా రావడం లదన్న విమర్శలు సైతం ఉన్నాయి.

పాత టెండర్ల గడువు ముగియడంతో పప్పు సరఫరా నిలిచింది : సూపర్‌వైజర్ సునీత

పప్పు కు సంబంధించి పాత టెండర్ల గడువు ముగిసింది. కొత్త టెండర్ల ను పిలిచారు. అందువల్ల పప్పు సరఫరా నిలిచిపోయింది. గుడ్లు ఇవాళ, రేపు అన్ని కేంద్రాలకు సరఫరా అవుతాయి. నకిరేకల్ పట్టణంలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. శిక్షణ తరగతులలో పాల్గొనడం వల్ల కేంద్రాలను సందర్శించలేకపోతున్నాం. నిర్వహణ సక్రమంగా లేని కేంద్రాలపై తగిన చర్యలు తీసుకుంటాం.

బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలి

- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం అధికారికి వినతి పత్రం అందజేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గతంలో కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లను పెంచాలని తీర్మానం జరిగిందన్నారు. ఎన్నికల ముగిసి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా బీసీల కు 42శాతం రిజర్వేషన్లు పై నేటికీ స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వంపై పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కొన్ని పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే మాత్రం బీసీ లందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. ఆర్లపూడి శ్రీను, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, నరేష్, గంగాధర్ , హరి గౌడ్,నవీన్, ఉపేందర్ పాల్గొన్నారు.

ముత్తినేని వీరయ్యను కలిసిన రవికుమార్

నవ తెలంగాణ- నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర వికలాంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ ను బుధవారం టి పి సి సి జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పల్స రవికుమార్ రాష్ట్ర వికలాంగుల శాఖ ముఖ్య కార్యాలయంలో కలిసి శాలువా కప్పి సన్మానించారు. పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలోజిల్లా నాయకులు తండు సైదులు గౌడ్, కర్నాకర్ రెడ్డి, కాడింగు శ్రీను, అవిలయ్య పాల్గొన్నారు.

ప్రస్తుతం ఖర్చులు తగ్గించుకోవడం అవసరం

- పది ఎకరాల లోపు రైతు భరోసా
- తెలంగాణలో 34, ఏపీలో 50 అసెంబ్లీ సీట్లు పెరగడం ఖాయం
- మండలి చైర్మెన్ గుత్తా సుఖేంద ర్ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని రూ. 7లక్షల కోట్ల అప్పు ఉందని రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా శ్వేత పత్రం విడుదల చేసిందని, ప్రస్తుతం ఖర్చులు తగ్గించుకోవడం అవసరమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రైతు బంధు, రైతు భరోసా కేవలం పది ఎకరాల వరకు ఇస్తే చాలని,సేద్యం చేసే భూముల కు మాత్రమే రైతు బంధు ఇవ్వాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం మంచిదేనన్నారు. ఇక రాష్ట్ర శాసన మండలి రద్దు అనేది అసంబద్ధమని, అలాంటి పరిస్థితే ఉత్పన్నం కాదన్నారు. వచ్చే రెండేళ్ల లో 2026 సంవత్సరంలో నియోజక వర్గాల పునర్విభజన చట్టం అమలవుతుందని, అప్పుడు తెలంగాణలో 36, ఆంధ్రప్రదేశ్ లో 50 అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అనర్హత విషయంలో గతంలో మండలి చైర్మెన్, స్పీకర్ గా వ్యవహరించిన వారు తీసుకున్నట్టుగానే తన నిర్ణయాలు కూడా ఉంటాయని చెప్పారు. శాసనమండలి చైర్మెన్ హోదాలో ఉండి రాజకీయాల గురించి మాట్లాడనని అన్నారు. ఏపీ,తెలంగాణ ముఖ్య మంత్రులు భేటీ కావడం శుభపరిణామమని, చాలాకాలంగా పెండిం గ్ లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. రెండు రాష్ట్రాల సీఎంల కలయికను అభివృద్ధి కోణంలోనే చూడాలని, అందులో రాజకీయ కోణం జొపించవద్దన్నారు. సీఎం ప్రతిపక్షాల బెదిరింపులకు అస్సలు భయపడ వద్దని, అప్పుడే అభివృద్ధి చేనంకోగలుగుతామన్నారు. తెలంగాణకు నీళ్ల రావాలంటే ఎత్తిపోతలు మినహా మరో మార్గం లేదన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి సీఎం ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. వచ్చే రెండేళ్లలో ఎస్ఎల్ బీసీ పెండింగ్ పనులు పూర్తి చేయాలని, తద్వారా నల్లగొండ జిల్లాలో సాగు నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు చాలా కష్టపడుతున్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి అవుతాయని అనుకుంటున్నట్లు తెలిపారు.



స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ

నవతెలంగాణ- చిట్యాలటౌన్

మండలంలోని ఆరెగూడెం గ్రామ అప్పర్ ప్రైమరీ స్కూల్లో బుధవారం దశమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు జతల యూనిఫాం, బ్యాగులతో కూడిన సామగ్రి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో దశమి కంపెనీ హెచ్ఓడి హెచ్ఆర్ టి సురేంద్రబాబు హెచ్ఆర్ బి.కరుణాకర్ రెడ్డి ఎం.జగదీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్ రెడ్డి ,ఉపాధ్యాయులు అరుణ, విజయసారథి ,మహేశ్వరి పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే తనిఖీ

నవతెలంగాణ- దేవరకొండ



అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా బుధవారం మండలంలోని మైనంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరమ్మతు పనులను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.. అనంతరం పంచాయితీ గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో చేపట్టిన వన నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, తిప్పర్తి రుక్మారెడ్డి,మాజీ ఎంపిటిసి సీత్య నాయక్, కిన్నెర హరికృష్ణ, మైనంపల్లి గ్రామ పంచాయితీ సెక్రెటరీ అంబేద్కర్, మాజీ సర్పంచ్ పాండు నాయక్,దిప్లా నాయక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మైత్రి ఉత్పత్తిదారుల సంఘం గోదాంకు శంకుస్థాపన

మండలంలోని మర్రిచెట్టు తండా లో నాబార్డ్, ట్రైకార్, ఆర్వో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైత్రి ఉత్పత్తిదారుల సంఘం గోదాం నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ భూమి పూజ,శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్, తిపర్తి రుక్మా రెడ్డి,మైనంపల్లి మాజీ ఎంపిటిసి లు కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, సీత్య నాయక్, నాబార్డ్ జిల్లా మేనేజర్ వినయ్, సీఈఓ కాజా ఖైరతాలి, కిన్నెర హరికృష్ణ, దీప్లా నాయక్, లక్ష్మ నాయక్,ఆంజనేయులు,అంజయ్య, పాండు నాయక్, శ్రీను నాయక్,చిన్న నాయక్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పల్లా నర్సింహా రెడ్డి, గోవర్ధన్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,పాప నాయక్, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,రమేష్ నాయక్, శుభాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్

నవతెలంగాణ -దేవరకొండ



బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. పట్టణానికి చెందిన కుక్క ముడి వీరయ్య బీఆర్ఎస్‌లో క్రియాశీలక సభ్యత్వాన్ని పొంది ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం మృతుని కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును ఆయన భార్య కుక్కమూడి పార్వతమ్మకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ దేవరకొండ పట్టణంలో 11వ వార్డులో ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే ఆ కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, వాజీద్ పాషా, మైబెల్లి, కామోజీ మురళి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లలో మిగిలిపోయిన పోస్టులు కూడా భర్తీ చేయాలి

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం

నవతెలంగాణ -హాలియా

ప్రమోషన్లలో మిగిలిపోయిన పోస్టులు కూడా తదుపరి సీనియారిటీ జాబితాలో ఉన్న ఉపాధ్యాయులచే భర్తీ చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం కోరారు. బుధవారం మండలకేంద్రంలోని పాఠశాలలో ఆ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీలు ,ప్రమోషన్ల పట్ల హర్షం వ్యక్తం చేశారు,అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచమల్ల రమాదేవి, అనుముల మండల అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, సీనియర్ నాయకులు కోడుమూరి వెంకట్రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వరరావు ,వీరా సింగ్ ప్రశాంత్



కుమార్, ఉపాధ్యక్షురాలు మచ్చ సునిత,ఓరుగాల సరిత , కట్ట మధుసూదన్, లూసి మేరీ, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ మద్దెల ప్రసాద్ ,సయ్యద్ మియా, యాదయ్య సైదులు, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ఉన్న అవకతవకులను అధిగమించాలి



నవతెలంగాణ-చిలుకూరు

ప్రజాపాలనలో ఉన్న ఆవకతవకులను అధిగమించాలని మండల స్పెషల్ ఆఫీసర్ రూపేందర్ సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలనలో ఉన్న అవకతవకలను సరిచేసే ఆప్షన్లను పరిశీలన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో కొంతమంది ప్రజాపాలనలో అప్లై చేయని వారు మరల చేసుకోవాలని ఆప్షన్ ఇచ్చినప్పటికీ ఆప్షన్ ఓపెన్ కాకపోవడంతో లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరగలేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అన్ని ఆప్షన్లు వచ్చే విధంగా సరిచేయాలని తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో గిరిబాబు ఎం పి ఓ ఇబ్రహీం సూపరిడెంట్ ప్రతాప్ సింగ్ జూనియర్ అసిస్టెంట్ పద్మజ పాల్గొన్నారు.

డీఎస్సీని వాయిదా వేయాలి

- బీఆర్ఎస్ నేత మట్టపల్లి వెంకట్ యాదవ్

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీని వెంటనే వాయిదా వేయాలని బీఆర్ఎస్ నేత మట్టపల్లి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, డిఏఓ, టెట్ పరీక్షలను నిర్వహించడం జరిగిందని వెంటనే డిఎస్సి పరీక్ష ఉంటే దానికి సన్నద్ధం అవ్వడానికి సరైన సమయం లేదని అన్నారు. డీఎస్సీలో కొత్త సిలబస్ మార్పులు చేశారని దాన్ని పూర్తిగా చదవడానికి సమయం పడుతుందని వరుస పోటీ పరీక్షల నేపథ్యంలో నిరుద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. అధికారంలోకి రాకముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని మెగా డీఎస్సీని నిర్వహిస్తామని చెప్పి ఈరోజు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మొండి వైఖరితో పంతానికి పోకుండా అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తగిన న్యాయం చేయాలని కోరారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యం.రాంబాబు
- జిల్లా వ్యాప్తంగా కార్మికుల డిమాండ్స్ డే కార్యక్రమాలు



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ రంగ సంస్థలైన యల్ఐసీ, ఆర్టీసీ సంస్థలను ప్రయివేటీకరణ చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను, ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు యం. రాంబాబు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సీఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద 'డిమాండ్స్ డే' నిర్వహించి తహశిల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. స్వాతంత్యం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు వలన దేశ ఆర్థిక స్థితి అభివృద్ధి చెందినదని తెలిపారు. ఫలితంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. కాని నేటి పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యస్.డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, భైరు శ్రీకంట్లం, యల్ఐసి ఏజంట్ల సంఘం జిల్లా నాయకులు సారెడ్డి వెంకట రెడ్డి, చిల్లంచర్ల కృష్ణయ్య బోళ్ల వెంకటరెడ్డి, ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సట్టు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉరితాడుగా మారిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలి: ఎస్‌డబ్ల్యూఎఫ్

కార్మికులకు ఉరితాడుగా మారిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త "కోర్కెల దినం"గా డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక డిపోలో బ్యాడ్జీలు ధరించి విధులకు కార్మికులు హాజరై మాట్లాడారు. ఆర్టీసీలకు రాజ్యాంగం కల్పించిన రక్షణను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సహాయ కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ రెడ్డి, డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మయ్య, డిపో కోశాధికారి శ్రీకంఠం, కెవి రెడ్డి, ఎల్లయ్య,సైదులు, దామోదర్, ఎలేంద్ర, కృష్ణ, పివి స్వామి, పిచ్చయ్య, శ్రీను, సతీష్, రవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎస్) : గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ ఆత్మకూరు మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు కార్మికుల కోర్కెల దినం నిర్వహించి ఆత్మకూరు ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి నాయకులు మండల వీరన్న, మారపాక ముత్తయ్య నవిలే వెంకన్న, బొప్పని కనకమ్మ, ములకలపల్లి రాములు పాల్గొన్నారు.

మఠంపల్లి: కార్మికుల కోర్కెలదినం సందర్భంగా మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, ఇంటి రవి,మైసయ్య, లింగమ్మ,సంతోషి, బాల్రెడ్డి సుజాత,ప్రసాదు, శాంతకుమారి, లచ్చ పాల్గొన్నారు.

మునగాల : కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడారు. అనంతరం తాహశీల్దారు ఆంజనే యులు కు వినతిపత్రం అందించారు. ధర్నాకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు, రైతు సంఘం మండల నాయకులు వెంకటాద్రి మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో కిన్నెర వెంకన్న, ఆశ వర్కర్స్ యూనియన్ నాయ కులు వాణి, అనిత, వనజా, మంగ మ్మ, ధనమ్మ,ఎస్ లింగమ్మ, ఐకెపి వివోఏ ఉమారాణి, సామ్రాజ్యం, చిన్న సైదులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పాలన సాగిస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. బుధవారం పట్టణంలోని తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కార్మిక చట్టాల రక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి శ్రీను, గుంజ వెంకటి, చింతకాయల సీతయ్య, ములకలపల్లి సత్యం, ఇంటి రామన్న, దేశపోయిన లక్ష్మీ నరసయ్య ఆత్మారి సత్యం, ఉప్పతల వెంకీ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామమూర్తి అన్నారు. కార్మిక సంఘాల పిలుపుమేరకు నేరేడుచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో సురగి సైదులుగౌడ్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో జన్నాడు రోడ్డు ఆటో యూనియన్ అధ్యక్షులు శంబిరెడ్డి మిర్యాలగూడ రోడ్డు ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్కే మీరా ఎం నగేష్ మల్లేష్ యాదవ్ భాస్కర్ నాయక్ సైదులు రత్నా నాయక్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-మఠంపల్లి

మండల పరిధిలోని చౌటపల్లిలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రామిరెడ్డి, జక్కుల వీరయ్య, రిటైనర్ లాయర్ కాల్వ శ్రీనివాసరావులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసదస్సులో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని వివిధ చట్టాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

విద్యార్థులకు డైరీలు పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

విద్యార్థులకు ఉచితంగా డైరీలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి అన్నారు. బుధవారం మండలంలోని రామాపురం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మేజోరాం సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ముత్తు వేముల వారి మిత్రబృందం అందించిన డైరీలను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం డైరీలకు సహాయ సహకారాలు అందించిన మిత్రబృందాన్ని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టివై ఎల్ఎన్ స్వామి చందా రాములు డి వెంకటరెడ్డి వెంకన్న రామాంజలి దేవి ఎస్ అరుంధతి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కష్టపడిన ప్రతి నాయకునికి గుర్తింపు

నవతెలంగాణ కోదాడరూరల్

కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి నాయకుడికి గుర్తింపు ఉంటుంది అని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని మలక్ పెట్ వద్ద ఉన్న రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్యాలయంలో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన ముత్తినేని వీరయ్య వర్మను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించనట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి నాయకుడికి గుర్తింపు ఉంటుంది అనడానికి వీరయ్య చైర్మెన్‌గా ఎన్నిక కావటమే ఓ నిదర్శనమని అన్నారు.

పటేల్ రమేష్ రెడ్డికి ఘన స్వాగతం

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్‌గా పటేల్ రమేష్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటిసారి సూర్యాపేటకు వస్తున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు దారోజు జానకిరాములు ఆధ్వర్యంలో కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి రమేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ధరావత్ రవి, మునీర్ ఖాన్, నర్సిరెడ్డి, కొండ వెంకన్న, రాంమల్లు, శిగ తిర్పయ్య, కోటయ్య చారి, పంతం ఉపేందర్, గోగుల వెంకటరమణ, శ్రీను, కొప్పు ఉపేందర్, పెద్దపోలు వీరయ్య గౌడ్, వినోద్, కొప్పు రాజీవ్, శివ పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

గర్భిణులు మంచి పౌష్టిక ఆహకారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం నేరేడుచర్ల పట్టణం రాజీవ్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించి మాట్లాడారు. గర్భిణులు ఎల్లప్పుడూ డాక్టర్ చెకప్ చేయించుకోవాలని అంగనవాడీ సూపర్వైజర్ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ల పాపమ్మ జయమ్మ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా జక్కల నరేందర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్నగర్ పీఏసీఎస్ చైర్మెన్‌గా జక్కుల నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా సహకార అధికారి పద్మ ప్రకటించారు. చైర్మెన్ పదవికి ఒకే ఒక నామినేషన్ వచ్చినందున సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ పద్మజ అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య ఆడిటర్ అంబేద్కర్ పరపతి సంఘం ఉపాధ్యక్షుడు కంచర్ల మధుసూదన్ రెడ్డి డైరెక్టర్లు దేవరం మల్లేశ్వరి జక్కుల మల్లమ్మ కందుల లక్ష్మి కటారి పద్మ మీసాల శ్యాంసుందర్ గోసుల శ్రీను దుగ్గి బ్రహ్మం కటారి శ్రీను రాయల వెంకటేశ్వర్లు భూక్య లచ్చిరాం నాయక్ పీఏసీఎస్ కార్యదర్శి పులిచింతల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ వామపక్ష పార్టీల నాయకులు పాల్గొని నూతన అధ్యక్షున్ని అభినందించారు.

ప్రతి ఇంట్లో మహిళలు 5 మొక్కలు నాటాలి

నవతెలంగాణ-చిలుకూరు

ప్రతి ఇంట్లో మహిళలు ఐదు మొక్కలు నాటాలని మండల ప్రత్యేక అధికారి రూపేందర్ సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వనమ మహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో గిరిబాబు ఉపాధి హామీ ఎపిఓ నిర్మల గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్ జూనియర్ అసిస్టెంట్ ధర్మయ్య గౌడ్ గ్రామపంచాయతీ ఉపాధామీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ దశలో ఆగిపోయిన 100 పడకల ఆసుపత్రి

- నిర్మాణం పూర్తి అయ్యేది ఎప్పుడో ?
- నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందేది ఎన్నడో ?



నవతెలంగాణ-తుంగతుర్తి

పేదలు అనారోగ్యానికి గురైతే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రే పెద్దదిక్కు.. కానీ అక్కడి ప్రజలు దవాఖానకు వెళ్లాలంటే కనీసం రెండు గంటలు ప్రయాణం చేయాల్సిందే. ఈ బాధల నుండి విముక్తి కల్పించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తుంగతుర్తికి మంజూరైన వంద పడకల ఆసుపత్రికి గత అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆర్భాటంగా 29 సెప్టెంబర్ 2023న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. దీనికోసం రూ.35 కోట్లకు పైగా నిధులు విడుదల చేసి టెండర్లను కూడా పిలిచి గుత్తేదారును ఎంపిక చేశారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామెల్ 5 ఫిబ్రవరి 2024 న ఆస్పత్రి భవన నిర్మాణానికి అట్టహాసంగా భూమి పూజ చేశారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 100 పడకల ఆసుపత్రి భవనానికి భూమి పూజ జరిగి నిర్మాణ పనులు వేగవంతం కావడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఏమైందో ఏమో కానీ గత రెండు నెలల నుండి నిర్మాణ పనులు గుత్తేదారు పూర్తిగా నిలిపివేశాడు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తయి వినియోగంలోకి వస్తే ఈ ప్రాంత ప్రజలకు సూర్యాపేటకు వెళ్లకుండా వైద్య సేవలు లభిస్తాయి అన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పాత ఆసుపత్రి సగభాగం కూల్చివేసి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. మిగతా సగం ఆసుపత్రి భవనంలో వంద పడకల ఆసుపత్రికి సంబంధించిన సుమారు 30 మందికి పైగా వైద్య సిబ్బందితో పాటు డాక్టర్లు హాస్పిటల్ సూపరిండెంట్ విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఈ ఆస్పత్రిలో ఓపి సేవలు మాత్రమే రోగులకు అందుతున్నాయి. పేరుకే 100 పడకల ఆసుపత్రి అయినా రోగులకు సరైన వైద్య సహాయం అందకపోవడంతో సూర్యాపేటకు వెళ్లాల్సి వస్తుందని రోగులు వాపోతున్నారు. ఇందులో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సమీపంలోని వెంపటి గ్రామానికి తరలించారు. ఆసుపత్రి నిర్మాణం పనులు ఆగడానికి కారణాల కోసం పైఅధికారులకు ఫోన్ చేస్తే స్పందన రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తిచేసి వినియోగంలోకి తెచ్చి ఈ ప్రాంత ప్రజలకు సరైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రూ.4కోట్లకు పైగా ఖర్చు చేశా.. బిల్లులు రాలే : కాంట్రాక్టర్

తాను ఇప్పటికే వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం కోసం రూ.4 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి బిల్లులను అధికారులకు పంపినా.. డబ్బులు జమ కావడం లేదని కాంట్రాక్టర్ తెలిపాడు. నిధులు విడుదల కాకుండా తాము పనులు పూర్తి చేయలేమని తెలిపారు.

విద్యార్థినుల సమస్యలపై అధికారులు అలసత్వం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దన్యాకుల శ్రీకాంత్ వర్మ



నవతెలంగాణ-సూర్యాపేట

బాలెంల ఎస్సీ గురుకుల విద్యార్థినుల సమస్యల పట్ల అధికారులు అలసత్వం వహించడం సరైంది కాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దన్యాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం స్థానిక వియన్ భవన్‌లో జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. గత పది రోజులకు పైగా కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై ప్రిన్సిపల్ అరాచకాలపై గల మెత్తి ఎన్నోసార్లు నిరసనకు దిగినా.. ఇంతవరకు వారి సమస్యలను పరిష్కారం చేయడంలో అధికారులు విఫలం అయ్యారన్నారు. ప్రిన్సిపాల్ మద్యం తాగుతూ విద్యార్థినిలను అసభ్య పదజాలంతో దూషిస్తుందని, వారి తల్లిదండ్రులను అవమానపరిచేలా మాట్లాడుతుందని విద్యార్థినిలు ఆరోపిస్తున్నారని తెలిపారు. ప్రిన్సిపల్ కుమారుడు కళాశాలలో రాత్రి సమయంలో ఉండటం విద్యార్థులకు ఇబ్బంది కలగజేసిందన్నారు. ప్రిన్సిపల్ తన కార్యాలయంలో బీర్లు తాగుతుందని ఆధారాలతో నిరూపించినా ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయకుండా, తాత్సర్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో తరచు వారు బయటకు వచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడంతో తరగతులను కోల్పోతున్నారని, వారి చదువులకు ఆటంకం కలగకుండా తక్షణమే సమస్యను పరిష్కారం చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, సుమన్, తన్వేష్, విష్ణు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు, సైబర్‌క్రైంపై ఉక్కు పాదం

- పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-తుంగతుర్తి

మాదక ద్రవ్యాలు, సైబర్‌క్రైంపై ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఇటీవలే ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను నూతనంగా నిర్మించే భవనాన్ని పరిశీలించి, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. మండలంలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలని, సాయంత్రం వేళల్లో రోడ్లపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్‌లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవికుమార్, తుంగతుర్తి సీఐ శీను నాయక్, ఎస్ఐ ఏడుకొండలు, ఎస్సై రవికుమార్, ఏఎస్ఐ భగవాన్,స్టేషన్ సిబ్బంది మురారి సైదులు,రవి తదితరులు పాల్గొన్నారు.

రూ.2 వేల కోట్లతో పర్యాటకరంగ అభివృద్ధి

- రూ.100 కోట్లతో సూర్యాపేటలో పర్యాటక అభివృద్ధి
- తెలంగాణ రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో రూ.2 వేల కోట్లతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి స్పష్టం చేశారు. చైర్మెన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత హైదరాబాద్ నుండి సూర్యాపేటకు వచ్చిన సందర్భంగా బుధవారం స్థానిక ఎన్టీఆర్ పార్క్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద వేలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తన మిత్రుడు సియం రేవంత్ రెడ్డి తనకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పర్యాటక రంగంలో రాష్ట్రన్నీ దేశంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా సూర్యాపేటని పర్యాటకంగా రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అన్ని సమయాల్లోనూ తన వెంట ఉండి మద్దతు పలికిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సూర్యాపేట అభివృద్ధి కోసం నిధులు తీసుకుని వస్తానని చెప్పారు.



తనకు పదవి రావడానికి కృషి చేసిన సీఎం సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో పాటు సీనియర్ నాయకులు మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేశ్ రెడ్డి సతీమణి పటేల్ లావణ్య,పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, ముదిరెడ్డి రమణా రెడ్డి, డా.వూర రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీనివాస్, దారవత్ వెంకన్న నాయక్,కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ,యడ్ల గంగాభవాని వీరమల్లు యాదవ్, నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, ,గట్టు జ్యోతి, ఫారుక్, నేరెళ్ళ మధు, బైరబోయిన శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, పాలడుగు పరశురామ్,పిల్లల రమేష్ నాయుడు, సాజిద్ ఖాన్,స్వామి నాయుడు,సైదిరెడ్డి,తండు శ్రీను,ధర్మా నాయక్, వల్దాస్ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫర్ కాదు.. సస్పెండ్ చేయాలి

- సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి
- కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల భారీ ధర్నా



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా బాలేంలలోని అరవిందాక్ష కాలేజీలో ఉన్న సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ విద్యార్థులకు మెనూ పాటించకుండా, నాణ్యమైన భోజనం అందించాలని అడిగిన విద్యార్థినిలను టార్గెట్ చేసుకోని వేధింపులకు గురిచేస్తోందని ఆమెను ట్రాన్స్‌ఫర్ కాదు సస్పెండ్ చేయాలని విద్యార్థులు బుధవారం బాలెంల స్టేజి నుండి కలెక్టర్ కార్యాలయం వరుకు ర్యాలీగా వచ్చి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నాకు పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు సరైన వసతులు లేవని ప్రిన్సిపాల్‌ని అడిగితే మీకు టీసీలు ఇచ్చి ఇంటికి పంపిస్తా అని బెదిరింపులకు గురిచేస్తుందన్నారు. తక్షణమే ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలని అన్నారు. ఆర్‌సిఓ అరుణ కుమారి జిల్లాలోని గురుకుల కళాశాల, పాఠశాలల ప్రిన్సిపాల్‌తో కుమ్మక్కై విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి ప్రిన్సిపాల్ శైలజని సస్పెండ్ చేసి ఆర్‌సిఓ అరుణ కుమారిపై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పూల్లూరి సింహాద్రి డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిరోధించాలి: డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

గంజాయి ఇతర మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిరోధించాలని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి అన్ని జూనియర్ ,డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్స్‌తో ఏర్పాటు చేసన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెల మూడో బుధవారం రోజు పోలీసులు ఆధ్వర్యంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏదైనా ఒక కళాశాలలో లేదా పాఠశాలలలో గంజాయి మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆయా విద్యా సంస్థల సహకారాన్ని కోరారు. ఈ డ్రగ్స్ మహమ్మారిని అనేది ఎట్టి పరిస్థితుల్లో కోదాడ పరిధిలోని కళాశాల పరిసరాలలో లేకుండా చేయడానికి విద్యా సంస్థల సహకారాన్ని అదేవిధంగా తల్లిదండ్రుల సహకారాన్ని అందించాల్సిందిగా చెప్పడం జరిగింది. గంజాయి ఇతర మదకద్రవ్యాలకు సంబంధించి ఏదైనా చిన్న సమాచారం అయినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి లేదా 100 కు తెలియజేయాలని కూడా కోరడం జరిగింది.ఈ సమావేశంలో పట్టణ సీఐ రాము, రూరల్ సీఐ రజిత రెడ్డి , వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-చిలుకూరు

చట్టాలపై పౌరులందరూ తప్పనిసరిగా అవగాహన పెంపొందించుకోవాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మండలంలోని ఆచార్యగూడెం గ్రామంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోదాడ బార్‌అసోసియేషన్ అధ్యక్షులు గట్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చిలుకూరు మండల తాసిల్దార్ ధ్రువకుమార్ చిలుకూరు ఎస్సై రాంబాబు గౌడ్ గ్రామ ప్రత్యేక అధికారి సిద్దార్థ బార్ అసోసియేషన్ కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి మంద వెంకటేశ్వర్లు టీ మురళి ఎస్ కే జానీ పాషా హేమలత ఎస్. కె హుస్సేన్ శరత్ దొడ్డ శ్రీధర్ హేమలత వెంకటాచలం కాటి రేణు అనిత, కోటయ్యవెంకటేశ్వర్లు నర్సిరెడ్డి ఎం నాగరాజు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకులకు నీరా రుచి చూపించిన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-మోటకొండూర్



సీపీఐ(ఎం) రాష్ట్ర విస్తృత సమావేశంలోఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులుకు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు బుధవారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నీరా రుచి చూపించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శి చౌగోని సీతారాములు తదితరులు పాల్గొన్నారు

జీపీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండలకమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



మండల గ్రామ పంచాయతీ ఎంప్లా యీస్ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూనియన్ మండలగౌరవ అధ్య క్షులుగా నోములస్వామి, అధ్యక్షులుగా కూరెళ్ళ కృష్ణయ్య, ప్రధానకార్యదర్శిగా ఇంద్ర పెల్లి జ్ఞానేశ్వర్,ఉపాధ్యక్షులు రాగటి శ్రీను ,సహాయ కార్యదర్శిగా కూరెళ్ల సైదులు, కోశాధి కారిగా సూదగాని రమేశ్,కార్యవర్గ సభ్యులుగా కలువల లక్ష్మయ్య, మేడే యాదయ్య, మోత్యార్‌పద్మ, వేముల లక్ష్మి, మందులఉప్పలమ్మ, ఏనుతల కవిత, కూరెళ్ళశ్రీరామక్కలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు డిమాండ్ చేశారు.బుధవారం కార్మికుల కోరికల దినం సందర్భంగా తహసీల్దార్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 డిసెంబర్ 7న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు ఉద్యోగ కార్మిక అనేక హామీలు ఇచ్చారు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిన హామీల గురించి ఊసే లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సునంధ,వసంత, జంగమ్మ, పారిజాత ,బాలామణి, ఉమా, పద్మ, ప్రమీల, సరిత, పుష్ప, సునీత, అరుణ,



భూదాన్‌పోచంపల్లిలో..

శారద,జయమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిఅర్బన్:కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్మికులు,అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్,అన్ని రంగాల కార్మికులతో నిరసన తెలిపారు.స్థానిక సాయిబాబా గుడి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ కార్మిక వర్గ సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ తెలంగాణ అంగన్వాడీటీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు రమాకుమారి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గంధమల్ల మాతయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఓదార్ రామచందర్,రాములు,ఆడెపు వెంకటేష్, హనుమంతు, పద్మాబాయి,రుక్మిణి ,భాగ్య భువనేశ్వరి,లక్ష్మీ కళమ్మ, రుక్మిణి, భాగ్య, రాధిక,చంద్రకళ,లక్ష్మీ పాల్గొన్నారు.

ఆత్మకూర్ఎం: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించి తమ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే పోరాటాలను తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీల ఉద్యోగ కార్మిక సంఘం మండలఅధ్యక్షులు కూరెల్ల కిష్టయ్య, ఉపాధ్యక్షులు రాగటి శ్రీను,



భువనగిరిలో..

కోశాధికారి సుదగాని రమేష్, కార్మిక సంఘం నాయకులు బెజ్జంకి నర్సింహాచారి, సైదులు, రామచంద్రు, కవిత, పద్మ, లక్ష్మీ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: మండలంలోని అంగన్వాడీ టీచర్స్, ఆయాలు యూనియన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.నినాదాలు చేశారు. రాజాపేటలో మొదటగా అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు భుర్గు స్వప్న ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించి, ముఖ్యమైన డిమాండ్స్ అయిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.అనంతరం తహసీల్దార్ దామోదర్‌కు



రాజపేటలో..

వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, భారతి, చంద్రకళ, మాధవి, రజిత, భాగ్యలక్ష్మి, దేవిక, మహాలక్ష్మి, సుజాత, వసంత, కృష్ణ లీలా, శాంత, శోభారాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి :మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించి తమ నిరసన తెలియజేశారు.తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జ్యోతి, శ్యామల, సునీత, భాగ్య, జ్ఞానమ్మ కల్పన, పద్మ శాంతి, లావణ్య, శారద, స్వప్న వరలక్ష్మి కనకలక్ష్మి, విజయ, అండాలు, పోచమ్మ పాల్గొన్నారు.

బీబీనగర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీములను ప్రయివేటీకరణ చేయకుండా కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచి స్కీములను మరింత బలోపేతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీబీనగర్ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.అనంతరం తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించాలని నిర్వహించామని తెలిపారు. ఈ పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం కార్మికులు



బీబీనగర్‌లో..

గుర్తించాలని కనిసవేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రయివేటీకరణను ఆపాలని, తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఇది జరిగి 10 ఏండ్లు దాటిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆశలు ధనమ్మ శోభారాణి, సునీత, జిపి వర్కర్స్ పాశం బాలయ్య, పద్మ, తిరుమల, అరుణ, రాజ్యలక్ష్మి కనకదుర్గ, రేణుక, విశాల, అనుష, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ర్యాకలశ్రీశైలం,మండల గ్రామ పంచాయతీల ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్షులు సిద్దంకి యాదగిరి, ఉపాధ్యక్షులు కొండ మడుగు బాలయ్య కోశాధికారి సాయిలు శ్రీపతి బాలరాజ్ కార్మిక సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో తుడు మల్లేష్ గుండె అండమ్మ పద్మ,నర్సమ్మ, లక్ష్మి కాంత్ మైలారం జాంగిరి తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారంలో..

పాలసంఘం చైర్మెన్లకు సన్మానం, శుభాకాంక్షలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట బుధవారం, నూతనంగా పాలసంఘం చైర్మెన్లుగా ఎన్నికైన సుంచు ఈదయ్య, కురారం కిష్టయ్యలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శాలువాతో సన్మానించడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కోల లింగయ్యగౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్‌రెడ్డి, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు యాకూబ్, గ్రామశాఖ అధ్యక్షులు పాండవుల సత్యప్రకాష్, మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్, సుంచు వినోద్, ఎండి ఉస్మాన్, కిష్టయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని సర్వేలు గ్రామ పంచాయతీపరిధిలోని మర్రిగూడెం, కొత్తకాలనీ గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం కోసం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి తన సొంత నిధులతో వాటర్‌ప్లాంట్,షెడ్డు నిర్మాణపనులను బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చిలకరాజు లక్ష్మయ్య,వెనుముల శేఖర్‌రెడ్డి, బాజా అంజయ్య,ఎల్లంకి నరేష్, గుత్తా సీతారాంరెడ్డి, ఎల్లంకి నర్సింహ, బొల్లమల్ల సత్యనారాయణ, ఈసం భద్రయ్య, ఎల్లంకి జంగయ్య,వడ్డేపల్లి రాజు,వడ్డపల్లి నరసింహ,పగిళ్ల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో భూపతి బాలాంజలి ఇటీవల విద్యుద్ఘాతానికి గురై మృతి చెందారు.వారి కుటుంబానికి జై భీమ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్‌కుమార్,జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్‌కుమార్,భూపతి మహేందర్, తాటికాయల సిద్ధులు, భూపతి బాలకిషన్, తాళ్లపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

భవన నిర్మాణ కార్మికులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఆసంఘం జిల్లా నాయకులు కొంగరి మారయ్య కోరారు బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.పెరిగిన స్టీల్,సిమెంట్ ధరల వల్ల కార్మికులకు చేతినిండా పని దొరకడం లేదన్నారు.స్టీల్,సిమెంట్ ధరలను తగ్గించాలని కోరారు.కార్మిక కుటుంబాలకు వర్తింపజేస్తున్న పెండ్లి కానుక రూ.30 వేల నుంచి రూ.లక్షకు పెంచాలన్నారు.ప్రసూతి అలవెన్స్ కింద రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్లు పైబడ్డ వారందరికీ వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలన్నారు.ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు.ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు.భవన నిర్మాణకార్మికులకు ఇళ్లు, స్థలాలు కేటాయించాలని కోరారు.రూ.10 లక్షల ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.పని ప్రదేశంలో ప్రమాదం జరిగి వికలాంగులైతే రూ.6లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విద్యుద్ఘాతంతో రెండు పాడిగేదెలు మృతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో బుధవారం పబ్బాల రమేశ్‌కు చెందిన రెండు పాడిపశువులు విద్యుద్ఘాతమై అక్కడికక్కడే మృతి చెందాయి.పాడిగేదెల విలువ రూ.2లక్షలు ఉంటుందని బాధిత రైతు వాపోయారు.తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి అభినందనసభ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు రచ్చ మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతి బదిలీలు, అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు మంచి చదువులు నేర్పించి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉంటుందన్నారు. వారికి పాఠశాలలో అనేక రకాలుగా పాఠాలు బోధించి మంచి చెడుల గురించి నేర్పించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేర్చడానికి అధ్యాపకుల కృషి మరువలేనిదన్నారు.అనంతరం ఎడ్ల సత్తిరెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, హైస్కూల్ చైర్మెన్ ఉడుత కవిత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బోడ విద్యాసాగర్,ఉపాధ్యాయులు యాకుబ్‌చారి, బిట్ల అరుణగాఫర్, లింగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు,షాహిన్‌భేగం, నిర్మల,స్కూల్ మాజీ చైర్మెన్ ఉడుత మహేందర్ పాల్గొన్నారు.



ఫిషర్స్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో పశువుల దవాఖానలో నిర్వహించిన ఫిషరీస్ డే సందర్భంగా ఫిషర్‌మెన్ జిల్లా అధ్యక్షులు సామల ధర్మరాజు, జిల్లా మత్స్య కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఫిషర్స్ రాష్ట్ర చైర్మెన్ మెట్టు సాయికి ఘనంగా సన్మానం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల ను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు, చేపపిల్లలు వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్ల నర్సింగ్‌రావు, పూసఅంజన్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఐదు గ్యారెంటీలను అమలు చేయాలని సత్యాగ్రహ దీక్ష

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కాంగ్రెస్ ఐదు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కిషోర్ మోర్చా ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ వద్ద రైతు సత్యాగ్రహదీక్ష నిర్వహించారు.కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు ఐదు గ్యారంటీల భరోసా ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకోమని ఏడు నెలల నుంచి మేము ఎన్నో సార్లు కోరినప్పటికీని పెడచెవి పెడుతూ సబ్ కమిటీల మీటింగ్‌లంటూ కాలయాపన చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షప్రలు పాశం భాస్కర్, సీనియర్ నాయకుడు చందుపట్ల వెంకటేశ్వరరావు, దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్, బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ గౌడ్,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు రంగారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టం శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కౌన్సిలర్ బిజెపి జిల్లా కార్యదర్శి వైజయంతి పాల్గొన్నారు.

నేడు మత్స్యకృషి వలల దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మత్స్య కృషి వలల దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 11:30 గంటలకు వెటర్నరీ ఆఫీస్ లో గల పాత మత్స్య శాఖ ఆఫీస్ నందు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మత్స్యశాఖ జిల్లా అధికారి రాజారం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మెన్ మెట్టు సాయికుమార్ హాజరుకానున్నట్లు, జిల్లా మత్స్యకారులు అందరూ హాజరు కావాలని కోరారు.

దూదివెంకటాపురం హైస్కూల్‌ను సందర్శించిన విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలను బుధవారం విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మదన్మోహన్ ఆకస్మిక సందర్శన చేశారు.మధ్యాహ్న భోజన సమయంలో ఆయన ఆకస్మికంగా పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యాన్ని పరిశీలించి గ్రీనరీ పట్ల సంతోషం వ్యక్తం చేశారు.రికార్డులు తనిఖీ చేసి హాజరు నమోదు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి తగు సూచనలు అందజేశారు.ఇటీవల నిర్వహించిన బదిలీలతో 75 శాతానికి పైగా కొత్త ఉపాధ్యాయులు రావడంతో ఒకింత ఇబ్బందికరమైనప్పటికీ పాఠశాల నిర్వహణ విద్యా బోధన చక్కగా చేయాలని సూచించారు. ప్రహరీ లేని కారణంగా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మదన్మోహన్ చెప్పారు. అవసరమైన మూత్రశాలలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నర్సింహాచారి, బల్లా వెంకటేశం, వెంకటేశం, రవీందర్, ఏలేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



తాజ్‌పూర్‌లో వైర్‌లెస్ సీసీ టీవీ కెమెరాల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలేజ్ కమ్యూనిటీ 16 వైర్‌లెస్ సీసీ టీవీ కెమెరాల ప్రారంభోత్సవానికి దాతగా ముందుకు వచ్చిన డాక్టరేట్ అవార్డు గ్రహీత, క్లబ్ డైరెక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశానికి ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి సభాధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారు మాట్లాడుతూ వైర్‌లెస్ సీసీ టీవీ కెమెరాలు గ్రామ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశామన్నారు. ఒకే సీసీ టీవీ కెమెరా 10 మంది పోలీసులతో సమానమన్నారు.కాకపోతే ఈ నూతన వైర్‌లెస్ సీసీటీవీ కెమెరాల ద్వారా గ్రామంలో కోతుల ద్వారాకానీ, భారీ వాహనాల ద్వారా ఎలాంటి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉంటుందని తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా గ్రామంలో జరుగుతున్న దొంగతనాలను అరికట్టవచ్చన్నారు.మామూలు కెమరాల పనితీరు కంటే 100 శాతం ఎక్కువ పని చేస్తాయని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ గవర్నర్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ నేను రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ సంస్థలో 10ఏండ్లుగా పని చేస్తున్నానన్నారు. రోటరీ క్లబ్ ద్వారా గ్రామంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా తాజ్‌పూర్‌లో వైర్‌లెస్ సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.ముఖ్యఅతిథి రాంప్రసాద్ మాట్లాడుతూ ర్యాకల శ్రీనివాస్ క్లబ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు అలుపెరుగని సైనికుడిలా పనిచేస్తున్నాడన్నారు.సీసీ కెమెరాలను ప్రారంభించిన అనంతరం ముఖ్య అతిథులకు క్లబ్ డైరెక్టర్ , డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్, ఎండి అనిఫ్ మెహమన్ క్లబ్ భువనగిరి అధ్యక్షులు, గవర్నర్ సింగమైన నర్సింగ్‌యాదవ్,న్యూ క్లబ్ చైర్మెన్ యెంపల్ల బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ యెంపల్ల వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు సద్ది వెంకట్‌రెడ్డి, కార్యదర్శి పిన్నపురెడ్డి సుమంత్‌రెడ్డి, సెంట్రల్ క్లబ్ చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాశ్‌రెడ్డి,చైర్మెన్ పార్టనర్‌సిప్ గవర్నర్ పక్కీరు కొండల్‌రెడ్డి , మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.




ప్రజా సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ తెలిపారు.ఆలేరు మండల కేంద్రంలో బుధవారం ఇంటి స్థలం లేని వారితో సమావేశం పార్టీ నాయకులు బొడ్డు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత అర్హులైన పేదలకు రేషన్ కార్డులు లేక ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గత ప్రభుత్వం నుండి రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి అందడం లేదన్నారు.అర్హులైన పేదలకు పెన్షన్లు ఇంటి స్థలాలు రేషన్ కార్డులు అన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మౌలికవసతుల కల్పనకు నిరంతరం కృషి :జెడ్పీటీసీ


నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు మండల పరిధిలో మౌలిక వసతుల కొరకు నిరంతరం తన వంతుగా కృషి చేశానని జెడ్పీటీసీ కుడుదల నగేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు గడిచిన ఐదేండ్లలో ప్రణాళికా బద్ధంగా పనిచేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో మరింత అభివృద్ధి పనులు జరుగుతాయని భావిస్తున్నట్లు చెప్పారు. ఆలేరును నలెడ్జి సొసైటీగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు.

ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాగుల ఉపేందర్ యాదవ్‌ను బుధవారం కురుమసంఘం నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌర బక్కులు, రేగు సిద్దులు,, పోసిగొండ రాములు, నకిర్త కనకరాజు, గవ్వల సిద్దేశ్వర్ ,జూకంటి జానకి రాములు ,మోటే బాల మల్లేష్ ,మాయ కోటి రాజు, ఎమ్మా శ్రీను,గౌర బాలరాజు, బర్మా రామచంద్రం,జూకంటి ఐలయ్య ,జన్నెగణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన కడారి అంజయ్యయాదవ్ ఇటీవల మృతిచెందారు. గ్రామ వీఆర్‌ఏగా అంజయ్య విధులు నిర్వర్తించేవారు. బుధవారం అంజయ్య దశదినకర్మ నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేశం, బీఎన్.రెడ్డిలు హాజరై అంజయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అంజయ్య కుటుంబానికి బండమీది మల్లేశ్ రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఊదరి నర్సింహా, మాందోరి సురేశ్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము లక్ష్మయ్య, బండమీది ఎల్లయ్య, బాతరాజు దశరథ పాల్గొన్నారు.

బండ్రు శోభారాణిని కలిసిన సంజీవరెడ్డి

నవతెలంగాణ-మోటకొండూర్



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ చైర్‌పర్సన్‌గా నియమితులైన బండ్రు శోభారాణిని బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వై.సంజీవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.శాలువా కప్పి సత్కరించారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలానికి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న వంటి ఉపేందర్‌ను కాంగ్రెస్ మండల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏమ్మా నాగరాజు, కురుమసంఘం అధ్యక్షులు ఏమ్మా శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు ఐరేని రాజు, మాజీ ఉపసర్పంచ్ రామిరెడ్డి, బూతు అధ్యక్షులు నారపాక కరుణాకర్, పాలసంఘం సొసైటీ చైర్మెన్ బాబురెడ్డి, మూల నర్సిరెడ్డి, ఏమ్మ బీరప్ప, కాంగ్రెస్ మండల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాంగ్‌గళ్ళ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిశున్ని దర్శించుకున్న ప్రభుత్వవిప్, ఎంపీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్టలక్ష్మీనరసింహస్వామి ని ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బుదవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఇద్దరు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్, మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ముఖ్యర్ల మల్లేషం, బందారపు భిక్షపతి, గుండ్లపల్లి నర్సింహా,గుడ్ల నరేష్,బొజ్జ సాంభేష్, బిట్టు కిశోర్, గుండ్లపల్లి ముత్యాలు, ముఖ్యర్ల వెంకటేశ్ తదతరులు పాల్గోన్నారు.

బీఆర్ఎస్ మండలఅధ్యక్షునిగా సట్టు తిరుమలేశ్

నవతెలంగాణ-రాజపేట



బీఆర్ఎస్ నూతన అధ్యక్షులుగా సీనియర్ నాయకులు సట్టు తిరుమలేశును బుధవారం రాజపేట మండల చలిమిడి ఫంక్షన్‌హాల్లో మాజీ డీసీసీబీ చైర్మెన్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ సందిలా భాస్కర్‌గౌడ్, వెంకట్రాంరెడ్డి, గోపాల్‌గౌడ్, గుంటి మధుసూదన్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, జస్వంత్, రెడ్డబోయిన రాజు, గొడుగు రాజు సోమలింగం గుప్తా, కనకయ్య, గోపాల్ రెడ్డి, మోతుపల్లి నవీన్, జానకి రాములు, రవి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ బుధవారం సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్ తో కలిసి ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి, జులై 1 నుండి ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు చెల్లించాలని, పింఛన్, వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ సఫియా, జయప్రద, అనిత, అయిలమ్మ రమ్య పాల్గొన్నారు.



కస్తూర్బాగాంధీ పాఠశాలలో డీఈఓ తనిఖీ

నవతెలంగాణ -పెద్దవూర



మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖాధి కారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శపాఠశాల పనులను,పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్ ,బాత్రూంలను, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సురక్షిత మంచి నీళ్ళు వస్తున్నాయా అని వారిని అడగ్గా వస్తున్నాయని బదులిచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కూరగాయలు, పప్పులు,బియ్యం శుభ్రంగా ఉంచాలన్నారు. . సీజనల్ వ్యాధుల కాలంపరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ లావూరి బాలు నాయక్, ఎస్ఓ, ఉన్నారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

గురువారం | జులై 112024 | www.navatelangana.com

ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో సత్తాచాటిన తేజ విద్యార్థులు

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలోని తేజ పాఠశాలలో గత సంవత్సరం మార్చి నెలలో నిర్వహించిన ఇండియన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటీ లెవెల్-2లో పాల్గొన్న విద్యార్థులు బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలో తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఆరుగురు ఎక్సలెన్స్ అవార్డులను, 21 మంది విద్యార్థులు వివిధ తరగతుల్లో గోల్డ్ సిల్వర్ బ్రాంచ్ మెడల్స్‌ను సాధించారని తెలిపారు. వీరికి బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో బహుమతుల ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ సంతోష్ కుమార్, గణిత ఉపాధ్యాయులు గోపి, రఘు, వీరభద్రం, నవ్య, రేణుక, పద్మజ, సోమనాయక్, రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తిరుపతి తరహాలో యాదాద్రి నర్సన్న దర్శనం

- రోజుకు 5వేల మంది భక్తులకు అన్నదానం
- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య
- ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి గుట్ట అభివృద్ధిపై బీర్ల సమీక్ష

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



తిరుపతి తరహాలో యాదగిరిగుట్ట నర్సింహస్వామిని 50 మీటర్ల దూరం నుండి భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్టు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. బుదవారం కొండపై బస్టాండ్ సమీపంలో సులబ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు.ఆలయ అభివృద్ధిపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కూమార్‌రెడ్డితో కలిసి రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆలయ అభివృద్ధి కోసం చేపడుతున్న పలు సమస్యలపై చర్చించారు.ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట అభివృద్ధిలో సహకరిస్తూ తిరుపతి తరహాలో యదగిరిగుట్టను అభివృద్ధి చేస్తామన్నారు. యాదగిరిగుట్ట లో స్వామి వారిని దూరం నుండి ఎక్కువ సేపు చూసే విధంగా అవకాశం కల్పించి ర్యాంప్‌తో కూడిన క్యూ లైన్‌ను ప్రారంభించామన్నారు.భక్తుల సౌకర్యార్థం నూతనంగా సులబ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించడం జరిగిందని, అన్నదాన సత్రంలో సుమారు 5000మంది భోజనం చేసే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. యాదాద్రి కొండపైన అత్యంత ముఖ్యమైనది భక్తులకు టాయిలెట్ సౌకర్యం కల్పించడమన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలకు యాదగిరిగుట్ట ఆలయం నిలయమన్నారు. స్వామివారి శఠగోపం, ముఖద్వారా దర్శనం క్యూ లైన్లను ప్రారంభించడం భక్తులకు మంచి అనుభూతిని ఇస్తుందన్నారు. యాదగిరిగుట్ట కొండపైన ప్లాస్టిక్‌ని పూర్తిస్థాయిలో నిషేధించామని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల, సందర్భంగా, వివాహ మహోత్సవం సందర్భంగా భక్తులు ఎవరైనా సరే అన్నదానాన్ని ఏర్పాటు చేయొచ్చని తెలిపారు. గిరిప్రదక్షిణలో భాగంగా యదారుషి మండపం ప్రహ్లాద మండపాన్ని నిర్మించినట్లు వివరించారు. యాదగిరిగుట్ట భక్తుల సౌకర్యార్థం శాశ్వతంగా పార్కింగ్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు.యాదాద్రి కొండపై నూతనంగా కొన్ని షాపులు ఏర్పాటవుతుయన్నారు.ఆలేరు నియోజకవర్గంలో అసాంఘీక కార్యకారపాలకు తావు లేకుండా ఎక్కడికక్కడ నిర్మూలిస్తామని చెప్పారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నిధుల్లో భాగంగా కోటి రూపాయలు ఆలేరు నియోజకవర్గానికి కేటాయించారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త నర్సింహ్మమూర్తి,ఈఓ బాస్కర్ రావు,అధికారులు పాల్గొన్నారు.

పొర్లగడ్డతండా-బండలేమూర్ రోడ్డు పూర్తి చేయాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



బండలేమూరు-పొర్లగడ్డతండా రోడ్డు అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ రోడ్డు నల్లగొండ,యాదాద్రి భువనగిరి,రంగారెడ్డి జిల్లాల పరిధిలోని బండలేమూరు, పొర్లగడ్డ తండా, ఇబ్రహీంపట్నం, మంచాల, నారాయణ పురం, గట్టుప్పల్,చౌటుప్పల్, మర్రిగుడ మండలాల్లోని అనేక గ్రామాల ప్రజలకు రవాణామార్గంగా ఉంద న్నారు.ఈ రోడ్డు వెంట అర్టీసీబస్సులు నడుస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యంగా ఉందన్నారు.మట్టి రోడ్డు కావడంతో వర్షాలకు ఓర్రెలు,గుంతలుపడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.గతంలో రోడ్డు పాడవడంతో బస్సులు ఆగిపోయాని గుర్తుచేశారు. రోడ్డు రిపేర్ చేయాలని ప్రభుత్వాన్ని పలుమార్లు డిమాండ్ చేస్తే గత ప్రభుత్వం తాత్కాలిక నిర్మాణం కింద 2022 లో రూ.24 లక్షలు మంజూరు చేసిందన్నారు.మరమ్మతు పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ మధ్యలోనే ఆపేశారన్నారు.అర్టీసి అధికారులు ఈ రోడ్డు వెంట బస్సులు నడపడం సాధ్యం కాదని నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారన్నారు. బస్సులు ఆపేస్తే గిరిజన ప్రజలకు ఇబ్బంది అవుతుందని కెల్లోత్ తండ గిరిజననాయకులు దూద్యనాయక్ ముందుకు వచ్చి తన సొంత డబ్బులతో తాత్కాలికంగా రోడ్డుపైన జేసీబీతో మట్టిని పోయించారని చెప్పారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌తో రోడ్డుపై మిగిలిపోయిన సీసీపనులను వెంటనే చేయించి ఆర్టీసి బస్సులను ఆగిపోకుండా చేసి ప్రజలకు రవాణాసౌకర్యానికి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.బీటీ రోడ్డు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భూమి నిర్వాసితులతో సమీక్షా సమావేశం



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

భద్రాచలం నుండి గౌరెల్లి రోడ్డు విస్తరణలో భూమిని కోల్పోతున్న భూమి నిర్వాహ స్థితులతో బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి,,తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి 55 మంది భూ నిర్వాసితులతోసమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని వంకమామిడి ధర్మారెడ్డిపల్లి గ్రామాల పరిధిలో భూమి కోల్పోతున్న రైతులఅభిప్రాయాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు.సల్లోని గూడెం ధర్మారెడ్డి పల్లె,వంకమామిడి గ్రామాల రైతులు మాట్లాడారు.ధర్మారెడ్డిపల్లి, సల్లోనిగూడెం గ్రామాల రైతులు భూమి ప్రభుత్వం 24 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇస్తామనడంతో మా గ్రామంలో గాని చుట్టుపక్కల గ్రామాలలో గాని ఈ రేటు ఎక్కడ లేదని, సుమారు ఎకరం 80 లక్షల రూపాయలు ఉండడంతో భూములు కోల్పోవడం వల్ల నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.24 లక్షలకు ప్రభుత్వానికి ఇచ్చి రూ.80 లక్షలు పెట్టి కొనవడం సాధ్యం కాని విషయమన్నారు.ప్రభుత్వం పునర్‌ఆలోచించి నష్టపరిహారం అందిస్తే మా భూములు ఇస్తామన్నారు.డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, ధర్మారెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ కాటం మాట్లాడుతూ ధర్మారెడ్డిపల్లిలో 16.14 ఎకరాలు, వంకమామిడిలో 20.20 ఎకరాల భూమి కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు.మార్కెట్‌రేట్ ప్రకారం ప్రభుత్వం భూమిని కొనుగోలు చేయాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్

నవతెలంగాణ-నేరేడుచర్ల



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ బచ్చల కూరి ప్రకాష్ అన్నారు. బుధవారం ఆయన మున్సిపల్ పరిధిలోని ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డెన్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హాస్టల్లో ఎప్పటికప్పుడు పారిశుద్య పనులు చేపట్టాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, వసతి గృహంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ తనిఖీలో వారి వెంట మునిసిపల్ కమిషనర్ ఏ. అశోక్ రెడ్డి ఇన్చార్జ్ మేనేజర్ వీరారెడ్డి మరియు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

నవతెలంగాణ-చిలుకూరు



గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉండే ప్రజల సమస్యలు ప్రజా ఉద్యమాల ద్వారానే పరిష్కరించబడతాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవనంలో జరిగిన మండల పార్టీ విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో బలహీనపడిన బీజేపీ ఇకనైనా కళ్ళు తెరిచి రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ గ్రామ కార్యదర్శి ఎస్కె సాహెబలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు స్వతంత్ర సమరయోధులు దొడ్డ నారాయణరావు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు ప్రజా సంఘాల ఉద్యమ నాయకులు కొండ కోటయ్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడియాల రాజు చేపూరి కొండలు, నంద్యాల రామిరెడ్డి చిలువేరు ఆంజనేయులు కాంపాటి వెంకటయ్య కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-కోదాదరూరల్



పట్టణంలోని వాయల సింగారంరోడ్‌లో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి మాజీ సైనిక అధికారి ఐవివో స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్ రావు ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భూమి పూజకు హాజరైన మాజీ సైనికులతో పాటు పలువురు ప్రముఖులకు ఐవివో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్య జయంతి సందర్భంగా గోపయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐవిఓ రాష్ట్ర అధ్యక్షులు ఉజ్జిని రవీందర్ రావు, కేరళ స్టేట్ అధ్యక్షులు దివాకర్, సౌత్ జోన్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ సీఐ రాము, ఫ్యాట్రాన్స్, జగని ప్రసాద్, ప్రగతి నాగేశ్వరరావు,వీరనారి శారద, పిఆర్వో షేకు రమేష్, లక్ష్మీకళ్యాణి, వెంపటి ప్రసాద్, స్థల దాత కత్తి భగత్, నాగు బండి రంగా, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

కేబుల్ టీవీ ఆపరేటర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండల కేబుల్ టీవీ ఆపరేటర్ల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఉమ్మడి జిల్లా కేబుల్ టీవీ అధ్యక్షుడు బడుగుల ఉపేందర్, నకిరేకల్ మండల గౌరవ అధ్యక్షుడు రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నెమరుగొమ్ముల సూర్యచందర్ రావు, కార్యదర్శిగా కొప్పుల నాగేంద్రబాబు, ఉపాధ్యక్షుడిగా జెర్రిపోతుల శంకర్, కోశాధికారిగా పబ్బతి శ్రీశైలం ఎన్నికయ్యారు. అనంతరం మండల కేబుల్ ఆపరేటర్లు పూర్వ అధ్యక్షుడు భూపతి శ్రీనివాస్ ను, నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కేబుల్ ఆపరేటర్లు వెంకటయ్య, ముత్యాలు, సైదులు, శ్రీనివాసాచారి, శ్రీను, వెంకన్న, శ్రీనివాస్, గిరి, శివ, క్రాంతి, కిరణ్, వంశీ పాల్గొన్నారు.

13న టీడీపీ మండల సమావేశం జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 13న చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించనున్న ఆ పార్టీ మండలకమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనగా ఎన్నికైన పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మున్సిపల్ అధ్యక్షులు, కార్యదర్శులు, నూతన కార్యవర్గంతో ప్రమాణ పత్రం చదివించి, పార్టీ నియామక పత్రాన్ని అందజేయనున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ పచ్చ చొక్కాలు వేసుకొని సమావేశానికి హాజరుకావాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశ్‌గౌడ్, నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, పాశం రఘుపతి, యాట వెంకటేశం, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్, గోవిందరాజు, కృష్ణతేజ పాల్గొన్నారు.

కడవరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన ఎలమంచమ్మ

నవతెలంగాణు-గరిడేపల్లి



నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజాసమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు స్వతంత్ర సమరయోధులు గడ్డం ఎలమంచమ్మ అని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య అన్నారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో ఎలమంచమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా ఆమె పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో మేదరమెట్ల సీతారామయ్య దళానికి సద్దులు మోయడం రాష్ట్ర సమాచారం ఇవ్వడం గ్రామాలలో ఏదైనా జరిగిన ముందుండి పోరాడడం జరిగిందన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ మండల కమిటీ తరఫున సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ నాయకులు అంబటి బిక్షం, గ్రామ శాఖ కాశయ్య వీరయ్య భూషయ్య సైదులు వెంకన్న సైదులు రామారావు దుర్గయ్య నందిగామ సైదులు బ్రహ్మం వెంకన్న హుస్సేన్ ప్రసాద్ ములకలపల్లి సైదులు సుధాకర్ పాల్గొన్నారు.

నరసింహ మృతికి సంతాపం

నవతెలంగాణ- నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పోగుల నరసింహ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం స్థానిక నాయకులు బచుపల్లి రామలింగారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట స్థానికులు బచ్చుపల్లి మునేందర్ రావు, బొల్లెద్దు లక్ష్మయ్య, నకిరేకంటి అంజయ్య, తుమ్మల నాగేష్, బొల్లెద్దు వెంకన్న, చింత లక్ష్మయ్య , కందికంటి యల్లయ్య , బొస్క శంకర్, బొల్లెద్దు నాగరాజు, కందికంటి సుధాకర్, మేడి విక్రమ్, అయితగోని శ్రీను ఉన్నారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌గా రమేష్ బాబు



నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ ఆర్టీసీ డిపో నూతన మేనేజర్ గా తల్లాడ రమేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన రాజీవ్ ప్రేమ్ కుమార్ మే 31 వ తేదీన పదవీ విరమణ పొందారు . ఆయన స్థానంలో కరీంనగర్ లో అసిస్టెంట్ వర్క్ మేనేజర్ గా పనిచేసిన రమేష్ బాబు బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా డిపో ఉద్యోగులు ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

నర్సింహాచారికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా రత్న అవార్డు



నవతెలంగాణ- చండూరు

స్థానిక గీతా విద్యాలయం ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ పోలోజు నరసింహాచారి గత 25 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థి విద్యార్థులను డాక్టర్ల లాయర్లుగా ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దారు. నర్సింహాచారిని ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ అల్లూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ సంయుక్త గుర్తించి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా రత్న అవార్డుకు ఎంపిక చేశారు. అల్లూరి విల్సన్ ఈ అవార్డును ఈనెల 12వ తేదీన హైదరాబాదులోనీ ఏలివెట్స్ కల్చరల్ ఎలైట్‌లో అందజేయనున్నట్టు నర్సింహాచారి తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ- చండూరు



శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం గట్టుప్పల్, చండూరు, కనగల్ పోలీస్ స్టేషన్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు,సిబ్బంది పనితీరు, పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ,స్టేషన్ కేసుల స్థితిగతులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు,శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు మొదటి సారి పోలీస్ స్టేషన్ పరిశీలనకు వచ్చిన ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు . ఈ కార్యక్రమాల్లో సీఐ వెంకటయ్య,ఎస్ ఐ లు సురేష్, వెంకట్ రెడ్డి, రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను విస్మరించిన ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు నరేశ్, శంకర్

నవతెలంగాణ- నకిరేకల్



విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకో వడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వాగత సభను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేటు పాఠశాలలో ఫీజులు, పుస్తకాల అక్రమ అమ్మకాలపై కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ముడుపులకు అలవాటుపడి ప్రభుత్వ చట్టాలను అధికారులే నిర్వీర్యం చేస్తున్నారన్నారు. హైకోర్టు పరిధిలోని ఎంఈవో లకు సంబంధించిన కేసును తక్షణమే పరిష్కారం చేయాలని, రెగ్యులర్ ఎంఈవో, డీఈఓ లను నియమించాలని కోరారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ముస్కు రవీందర్, మహేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- తహసీల్దార్ కార్యాలయం సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తు దారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల రిజిస్టర్ చెక్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9:30 గంటలకు ఉద్యోగులు బాధ్యతగా కార్యాలయానికి హాజరుకావాలని కోరారు భూమి సమస్యలతో వచ్చిన రైతుల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కారం చేయాలన్నారు అలాగే రిజిస్ట్రేషన్ పనులు కూడా వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే విచారించి పరిష్కరించాలని సూచించారు నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసిల్దార్ హరిబాబు డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఆర్ఐ రామకృష్ణ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

చెట్టు ఆక్సిజన్ అందించి జీవకోటిని బతికిస్తుంది


- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



చెట్టు ఆక్సిజన్ అందించి జీవకోటిని బతుకునిస్తుందని అని ప్రభుత్వ విప్ అయిలయ్య అన్నారు. బుధవారం, యాదగిరి గుట్ట మండలం వంగపల్లి క్రీడాప్రాంగణంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి వనమహో త్సవం కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 20 కోట్లా 20 లక్షల మొక్కలు నాటే లక్ష్యం నిర్ణయించారన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యులను చేసి లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు.చెట్లను మనం బతికించాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు.ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మానవాళి మనుగడకు చెట్లు చాలా అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 75 వ వన మహోత్సవం కార్యక్రమంలో అందరం మన వంతుగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదుపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్, మండల అభివృద్ధి అధికారి నవీన్ కుమార్, ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఓ నారాయణ, పాఠశాల హెడ్మాస్టర్ రవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ మంగమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

'జర్నలిస్టు రమణ కుటుంబాన్ని ఆదుకుంటాం'



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

జర్నలిస్టు రమణ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని టీయూడ బ్ల్యూజేఐజేయూ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు, ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫర్ మిక్కిలినేని శ్రీనివాసరావు అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని కేటి అన్నారం గ్రామంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చలసాని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూ.23 వేలు ఆర్థిక సాయం రమణ కుటుంబానికి అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌అలివేలు భీమ్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్ ,ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్, కార్యదర్శి ఏబీఎస్ మల్లేష్, గుడిపూడి రామకృష్ణ, సుంకరబోయిన వెంకన్న యాదవ్, జానపాటి శంకర్ యాదవ్, ఉయ్యాల నరసయ్య, వేణుమాధవ్, కాటం గౌడ్ ఉన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ -వేములపల్లి

ఉమ్మడి వేములపల్లి మండలంలోని సబ్ స్టేషన్ల పరిధిలో నేడు ఏడు గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏ డి ఈ రవీందర్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. మాడుగుల పల్లి మండల కేంద్రంలోని 132/33 కేవీ సబ్ స్టేషన్లు మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేములపల్లి ,మాడుగుల పల్లి మండలంలోని మొల్కపట్నం ,లక్ష్మీదేవి గూడెం, బుగ్గ బావి గూడెం ,చెరువుపల్లి ,ఇందుగుల, ఆగా మోత్కూర్, పాములపాడు ,సీత్య తండా ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు, వ్యాపారస్తులు, రైతులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ -చిట్యాలటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు రైతు సంఘం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై తహసీల్దార్ కృష్ణ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రేషన్ కార్డ్ ఆధారంగా కాకుండా పట్టా పాస్ పుస్తకం ఆధారంగా బ్యాంకులో అప్పు తీసుకున్న ప్రతి రైతుకు చెందిన రెండు లక్షల అప్పును వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు రాములు , బుచ్చిరెడ్డి, రాములు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

గురువారం | జులై 11, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ న్యాయవాదిగా నాంపల్లి నరసింహ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా నాంపల్లి నరసింహను తాత్కాలికంగా నియమించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నాంపల్లి నరసింహ గత 24 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. గతంలో అదనపు పీపీగా పనిచేశారు.ఈ సందర్భంగా నాంపల్లి నరసింహ మాట్లాడుతూ తనకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు న్యాయం అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ అధిక ధరకు పుస్తకాలు అమ్ముతున్న మాంటిసోరి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డీఈఓ నారాయణరెడ్డికి కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్‌కుమార్ బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేండ్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కంప్లైంట్స్ ఇస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.గతంలో పుస్తకాలు అమ్మితే రూ.10వేల ఫైన్ చెల్లించినప్పటికీ యాజమాన్యం తీరుమార్చుకోలేదన్నారు.క్వాలిఫైడ్ టీచర్స్ లేకుండానే స్కూలు నడిపిస్తున్నారని ,స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ లేదన్నారు.

గ్రామ పంచాయతీ ట్రాక్టర్, ట్రాలీ చోరీ

- ఎనుగులదొరి పై ఎవరి కన్ను పడింది..
- వరుస దొంగతనాలతో.. బీభత్సం.
- భయపడుతున్న గ్రామస్తులు..
- దర్యాప్తులో పోలీసులు..

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎనుగులదొరి గ్రామ పంచాయతీ లో 2022వ సంవత్సరం జూలై 7న గ్రామ ఉపసర్పంచ్ ఇంట్లో పగటిపూట దొంగతనం చేసి బంగారం, నగదు అపహరించిన దుండగులు. నాటి నుంచి ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకు ఒకసారి నేటి వరకు వరస దొంగతనాలతో బీభత్సం సృష్టిస్తున్నారు.

గ్రామ పంచాయతీ ట్రాక్టర్, ట్రాలీ చోరీ

మండల పరిధిలోని ఎనుగులదొరి గ్రామ అవసరాల నిమిత్తం ప్రభుత్వం ద్వారా తీసుకున్న ట్రాక్టర్ నెంబర్ టి ఎస్ 05 ఎస్ 61151, ట్రాలీ నెంబరు (టి ఎస్ 05 యు ఈ 4801) గల వాహనంను రోజు మాదిరిగానే గ్రామ అవసరాలకు ఉపయోగించుకుని గ్రామంలోని నర్సరీ వద్ద. ట్రాక్టరు, ట్రాలీని గ్రామ పంచాయతీ నర్సరీ వద్ద మంగళవారం సాయంత్రం పెట్టి గేటు వేశారు. డ్రైవర్ సైదులు రోజు మాదిరిగానే బుధవారం ఉదయం 6గంటలకు డ్రైవర్ సైదులు వెళ్ళి చూసే సరికి అక్కడ పెట్టిన ట్రాక్టర్ , ట్రాలీ కనిపించలేదు. దీంతో చుట్టూ ప్రక్కల వెతకడం ప్రారంభించారు. ఎక్కడ కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.



వరుస దొంగతనాలతో.. బీభత్సం.

ఏనుగుల దోరి గ్రామంలో 2022 సంవత్సరం నుంచి దొంగతనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఇంట్లో దొంగలు పడి మూడున్నర తులాల బంగారం నగదును అపహరించారు, మరి కొంత కాలానికి , గ్రామంలో ఉన్న గుడిలో ఉన్న హుండీని ఎత్తుకెళ్లారు. అదే క్రమంలో ఆ గ్రామానికి చెందిన రమేష్ పశువుల దొడ్డిలో మేకపోతులను కారులో వచ్చి దొంగతనం చేసిన సంఘటన సీసీ కెమెరా లో నమోదయింది. వారం రోజుల కింద ఒక పశువుల దొడ్డి వద్ద అవును ఉరివేసి చంపేసిన సంఘటన చోటుచేసుకుంది. ఇలా గ్రామంలో ప్రతిసారి కొత్త తరహాలో ఎవరు ఊహించని విధంగా దొంగతనాలు జరుగుతున్నాయి.

ఎనుగులదొరి పై ఎవరి కన్ను పడింది

నూతనంగా గ్రామపంచాయతీగా ఏర్పడిన ఏనుగుల దొరి గ్రామం పై ఎవరికన్నుబడింది. ఏం జరుగుతుంది. ఎందుకిలా చిన్నా చితక దొంగతనాలతో విధ్వంసం సృష్టిస్తున్నారు. అనే విషయాలపై గ్రామంలో సర్వత్రా చర్చ నడుస్తుంది. మా గ్రామానికి ఏమైంది.? ఇలా ఎవరు చేస్తున్నారు. అని గ్రామస్తులు ప్రతి ఇద్దరు కలిసిన చోట చర్చించుకుంటున్నారు.

భయపడుతున్న గ్రామస్తులు..

మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ 55 గ్రామాలు ఉన్న మండలంలో కేవలం ఎనుగుల దోరి గ్రామంలో ఒక సంఘటనకు, మరో సంఘటనకు కొంతకాలం వ్యవధి ఇచ్చి వరుసగా దొంగతనాలు , చేయడం బీభత్సం సృష్టించడం పట్ల గ్రామస్తులు ఆలోచనలో పడి ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందో అని కేవలం ఎనుగులదోరి గ్రామంలోని ఎందుకు జరుగుతుందని భయబ్రాంతులకు గురవుతున్నారు.

దర్యాప్తులో పోలీసులు..

ఏనుగుల దొరి గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్,ట్రాలీ దొంగతనం జరగడం పట్ల పంచాయతీ కార్యదర్శి వి.గీతాంజలి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఇప్పటికే సీసీ ఫుటేజ్ ల ద్వారా ట్రాక్టర్ ను దుండగులు ఎత్తుకెళ్లిన దారిని వెతికే పనిలో నిమగ్నమయ్యారు.

పీడీఎస్ బియ్యంతో వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

- వారం రోజుల్లో 10 కేసుల్లో 689 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం సీజ్: ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో పీడీఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిల్వ స్థావరాలపై జిల్లా వ్యాప్తంగా సమాచారం సేకరించి దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా 10 కేసులు నమోదు చేసి 689 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఆంధ్రా ప్రాంతంలో కూడా దర్యాప్తు చేసి పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రభుత్వం ఒక మంచి లక్ష్యం, ఉద్దేశ్యంతో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పీడీఎస్ బియ్యంను అందిస్తుందని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ సైతం నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు బియ్యం అందించే మిల్లర్లపై, అంతరాష్ట్ర ట్రాన్స్పోర్ట్‌పై పోలీస్ నిఘా ఉన్నదని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడానికి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ రేషన్ డీలర్లు, మిల్లర్లు బాధ్యతగా పని చేయాలని కోరారు. పీడీఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేసే డీలర్స్, బ్రోకర్స్, మిల్లర్ల పై కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

విద్య, వైజ్ఞానిక శిక్షణాతరగతులను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



భువనగిరి జిల్లా కేంద్రంలోని వెన్నెల కళాశాల ఆడిటోరియంలో ఈ నెల 14,15వ తేదీల్లో ఎస్ఎఫ్ఐ విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు తెలిపారు. బుధవారం శిక్షణా తరగతుల కరపత్రాలను సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అధ్యయనం, పోరాటం నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో అందరికి సమాన విద్య, ఉపాధి దక్కాలని ఎస్ఎఫ్ఐ ఉద్యమిస్తుందన్నారు. ప్రస్తుతం విద్యారంగం ఆగమ్యగోచరంగా మారిందన్నారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలు, గురుకులాలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. నూతన విద్యా సంవత్సరం సమస్యలతో స్వాగతం పలికిందన్నారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందన్నారు. ఇప్పటికీ విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదన్నారు.ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల పేరుతో విద్యార్థుల చదువులకు ఇబ్బందిగా మారుతున్నా యన్నారు. చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళగానే మిగిలిపోయిందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్, అఫ్రిన్, సింధు, భాను, శ్రీధ పాల్గొన్నారు.

నిషేధిత పదార్థాలపై ఉక్కు పాదం మోపాలి: ఎస్పీ



నవతెలంగాణ-నూతనకల్

డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాలపై ఉక్కు పాదం మోపాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణము నెలకొందని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారిపై పీడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవికుమార్ ఎస్సై సైదులు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



రౌడీ షీటర్లపై నిరంతర నిఘా

- చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు
- నల్లగొండ వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంటుందని నల్లగొండ వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో చేసిన పొరపాట్లను మళ్ళీ చేయకుండా, నేరాలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. రౌడీ షీటర్ల కదలికలు ఎప్పటికప్పుడు తమకు చేరతాయని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రస్తుతం వచ్చిన కొత్త న్యాయ చట్టాలు కఠినంగా ఉన్నాయని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి కేసుల పాలైతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని గ్రహించాలన్నారు. గత నేర చరిత్రను వదిలేసి కుటుంబంతో సంతోషంగా గడిపి కష్టపడి పని చేసుకుని జీవించాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-హుజూర్ నగర్

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం హుజూర్నగర్ సిఐ చరమంద రాజు స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ చరమంద రాజు మాట్లాడుతూ పోలీసులు సైబర్ నేరాల నియంత్రణకు పటిష్టంగా పనిచేస్తున్నారన్నారు కాలేజీలు స్కూళ్లలో చదివే విద్యార్థులు ఇంటర్నెట్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసగాళ్ల మోసాలకు గురికావద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 నెంబర్‌కు ఫిర్యాదు ఇవ్వాలన్నారు. ఎస్సై ముత్తయ్య మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఏటిఎం పిన్ నెంబర్ సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమేష్ ప్రియదర్శిని డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పస్య శ్రీనివాసరెడ్డి సిబ్బంది నాగరాజు గోపి కళాబృందం సభ్యులు ఎల్లయ్య గోపి కృష్ణ చారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి కోమటిరెడ్డి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణ పరిధిలోని వివిధ కారణాలతో మృతి చెందిన రెండు కుటుంబాలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.30 వేల ఆర్థిక సహాయం అందించారు. 17 వ వార్డు ఆర్జాలబావిలో గాదరి గోపమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం పంపించారు. బుధవారం మందడి శ్రీనివాసరెడ్డి గాదరి గోపమ్మ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ.10 వేలను ఆ కుటుంబానికి అందజేశారు.

యువకుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

నల్గొండ పట్టణం 37 వార్డుకి యువకుడు కొండూరు నితిన్ ఆకస్మిక మరణించారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి ఈ విషయాన్నీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నల్గొండ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్ముల మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.కార్యక్రమంలో కొలనుపాక రవికుమార్, సురిగి మారయ్య, ఆయితరాజు శివ,కర్నాటి పవన్ పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

తిరుమలగిరి: నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని వి.స్రవంతి అన్నారు. తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో బుధవారం బుడిగే అహల్యా సోమనాథం వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను పరిశీలించి మాట్లాడారు. తుంగతుర్తి డివిజన్‌లో మార్చి నెల వరకు 1560 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ శశి కుమార్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు నర్సింహా, అనిల్, అఖిల్, మోహన్ రైతులు బుడిగే మనోవికాస్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ - చండూరు

ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చండూరు ఆర్డీవో కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయని, విద్యార్థులకు సరిపడా మంచినీరు, మరుగుదొడ్లు, బెంచీలు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకి ప్రహరీ గోడ లేకపోవడం వల్ల పాఠశాల ఆవరణలోకి కుక్కలు, పందులు సంచరిస్తున్నాయన్నారు. ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, మండల కార్యదర్శి కురుపాటి పరమేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కొండ్రెడ్డి సాయి, ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్, పవన్, సాయి, పాల్గొన్నారు.

పురపాలక సంఘం అభివృద్ధిపై సమీక్ష

ఆలేరు టౌన్: ఆలేరు పురపాలక సంఘం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ ఆలేరు పురపాలక సంఘం అభివృద్ధికి గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆలేరు పురపాల సంఘం అభివృద్ధికి మంజూరు చేయించిన30 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.టీయూఎఫ్ఐడీసీ నిధుల నుండి టెండర్ అయిన 3,80 కోట్ల రూపాయలు టెండర్ కానివి 15 కోట్ల రూపాయలు, అమృత స్కీమ్ నిధులు,12 కోట్ల రూపాయలు,ఆలేరు పురపాలక సంఘం అభివృద్ధికి చొరవ తీసుకుని, ఉన్నతాధికారులతో చర్చించి, మళ్లీ మంజూరు డబ్బులను వెంటనే టెండర్ పిలిపించి ,ఆలేరు అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సమీక్ష సమావేశంలో ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు సకాలంలో జరిగేలా చూడాలని కోరారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా విష్ణు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా పున్నం విష్ణును బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ నియామక పత్రాన్ని హైదరాబాదులో బీసీ సంఘం ఆఫీసులో అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి బిక్షపతి గౌడ్, గిరిగాని బిక్షపతి గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా యూత్ అధ్యక్షులు జెల్లా కుశలవ, విద్యార్థి విభాగం అధ్యక్షులు అజయ్ పాటిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు: ఆర్డీఓ

నవతెలంగాణ-నూతనకల్

రేషన్ దుకాణంలో బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసినా, దుకాణంలో అక్రమ నిలువలు ఉన్నా కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో వేణు మాధవరావు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని వెంకే పెళ్లిలో రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో బియ్యం అధికంగా నిల్వ ఉన్నట్లు గుర్తించి డీలర్‌పై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ధరణి సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ రేషన్ అక్రమాలను పూర్తిగా నియంత్రించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ నాయక్ ఆర్ ఐ ప్రసాద్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, AT: BHONGIR.
I.A.NO.295 OF 2018
IN
C.M.A.No.15 OF 2023.

BETWEEN:
Nomula Sugunamma and others.
...Appellants/petitioners
AND
Panjala Ailaiah and others.
...Respondents/ Respondent

To,
Mamidi Surender Reddy, S/o Yadi Reddy, Aged about: 36Yrs, Occ: Agriculture, R/oH.No.4-108, Near Water Tank,Kondamadugu Village Bibinagar Mandal, Nalgonda District, Telangana State.
(Respondents No.8)

NOTICE

Please take this notice that the above named Appellants/petitioners as filed the above CMA against you and other Respondents against order passed in I.A.NO.284 OF 2018 In O.S.No.101/2018, the case O.S.No.101 of 2018 for Declaration, Cancellation of Gift Settlement Deed, Recovery of Possession, Cancellation of Proceedings, and Correction of Pahanies. The above CMA case posted **on 22-07-2024,** for your appearance **at 10:30 A.M** before the above Hon'ble Court. If anybody have any objection they personally appear before this Hon'ble Court with proper proofs otherwise this Hon'ble Court decide case in absence of you on merits.

Therefore, you are hereby directed to appear before this Hon'ble the Court either in person or through your Advocate; else the matter will be decided in your absence. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
MAATURI. KISHAN RAO
Advocate
#3-1-201/1, Plot No. 43 Seetha Nilayam, Mythri Nagar, L.B. Nagar, Hyd-74, Cell No: 9848813373

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, AT: BHONGIR.
I.A.NO.296 OF 2018
IN
C.M.A.No.16 OF 2023.

BETWEEN:
Nomula Sugunamma and others.
...Appellants/petitioners
AND
Panjala Ailaiah and others.
...Respondents/ Respondent

To,
Mamidi Surender Reddy, S/o Yadi Reddy, Aged about: 36 Yrs, Occ: Agriculture, R/o H.No.4-108, Near Water Tank, Kondamadugu Village Bibinagar Mandal, Nalgonda District, Telangana State.
(Respondents No.8)

NOTICE

Please take this notice that the above named Appellants/petitioners as filed the above CMA against you and other Respondents, against order passed in I.A.NO.284 OF 2018 In O.S.No.101/2018, the case O.S.No.101 of 2018 for Declaration, Cancellation of Gift Settlement Deed, Recovery of Possession, Cancellation of Proceedings, and Correction of Pahanies. The above CMA case posted **on 22-07-2024**, for your appearance **at 10:30 A.M** before the above Hon'ble Court. If anybody have any objection they personally appear before this Hon'ble Court with proper proofs otherwise this Hon'ble Court decide case in absence of you on merits.

Therefore, you are hereby directed to appear before this Hon'ble the Court either in person or through your Advocate; else the matter will be decided in your absence. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
MAATURI. KISHAN RAO
Advocate
#3-1-201/1, Plot No. 43 Seetha Nilayam, Mythri Nagar, L.B. Nagar, Hyd-74, Cell No: 9848813373

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, AT: BHONGIR.
C.M.A.No.15 OF 2023.

BETWEEN:
Nomula Sugunamma and others.
...Appellants/petitioners
AND
Panjala Ailaiah and others.
...Respondents/ Respondent

To,
Mamidi Surender Reddy, S/o Yadi Reddy, Aged about: 36 Yrs, Occ: Agriculture, R/o H.No.4-108, Near Water Tank, Kondamadugu Village Bibinagar Mandal, Nalgonda District, Telangana State.
(Respondents No.8)

NOTICE

Please take this notice that the above named Appellants/petitioners as filed the above CMA against you and other Respondents against order passed in I.A.NO.284 OF 2018 In O.S.No.101/2018, the case O.S.No.101 of 2018 for Declaration, Cancellation of Gift Settlement Deed, Recovery of Possession, Cancellation of Proceedings, and Correction of Pahanies. The above CMA case posted **on 22-07-2024,** for your appearance **at 10:30 A.M** before the above Hon'ble Court. If anybody have any objection they personally appear before this Hon'ble Court with proper proofs otherwise this Hon'ble Court decide case in absence of you on merits.

Therefore, you are hereby directed to appear before this Hon'ble the Court either in person or through your Advocate; else the matter will be decided in your absence. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
MAATURI. KISHAN RAO
Advocate
#3-1-201/1, Plot No. 43 Seetha Nilayam, Mythri Nagar, L.B. Nagar, Hyd-74, Cell No: 9848813373

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, AT: BHONGIR.
C.M.A.No.16 OF 2023.

BETWEEN:
Nomula Sugunamma and others.
...Appellants/petitioners
AND
Panjala Ailaiah and others.
...Respondents/ Respondent

To,
Mamidi Surender Reddy, S/o Yadi Reddy, Aged about: 36Yrs, Occ: Agriculture, R/o H.No.4-108, Near Water Tank, Kondamadugu Village Bibinagar Mandal, Nalgonda District, Telangana State.
(Respondents No.8)

NOTICE

Please take this notice that the above named Appellants/petitioners as filed the above CMA against you and other Respondents against order passed in I.A.NO.285 OF 2018 In O.S.No.101/2018, the case O.S.No.101 of 2018 for Declaration, Cancellation of Gift Settlement Deed, Recovery of Possession, Cancellation of Proceedings, and Correction of Pahanies. The above CMA case posted **on 22-07-2024**, for your appearance **at 10:30 A.M** before the above Hon'ble Court. If anybody have any objection they personally appear before this Hon'ble Court with proper proofs otherwise this Hon'ble Court decide case in absence of you on merits.

Therefore, you are hereby directed to appear before this Hon'ble the Court either in person or through your Advocate; else the matter will be decided in your absence. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
MAATURI. KISHAN RAO
Advocate
#3-1-201/1, Plot No. 43 Seetha Nilayam, Mythri Nagar, L.B. Nagar, Hyd-74, Cell No: 9848813373

IN THE COURT OF THE V ADDL.DISTRICT JUDGE AT MIRYALGUDA
IA.NO.674 OF 2023
AND
I.A.NO.191 OF 2023
IN
U/R. AS.NO.

BETWEEN:
1) Vavilakolanu @ Thangada Yeshoda and others
...Petitioner/appellants
AND
1) Vavilakolanu Laxmamma (Since died) and Others
...Respondents/Respondents

To:
R-7.Vavilakolanu Chandama D/o Mohan Rao, age 25 years, Occ: household, R/o H.No. 6-2-79, V.T road, Ramagiri, Nalgonda town and district.
R-8. Vavilakolanu Deepak Baradwaj S/o Mohan Rao, age 22 years, Occ: student, R/o H.No. 6-2-79, V.T road, Ramagiri, Nalgonda town and district
...Respondents/Proposed respondent No.7 & 8

Whereas the above named Petitioner has made application to this court that You are hereby warned to appear in this court in person or by a pleader duly instructed on the 01-08-2024 at 10-30 A.M. to show cause against the application failing where in, they said application will be heard and determined exparte.

(By order of the Hon'ble court)
Vootukuri Surender Reddy
Bantu Mahesh
Advocate,Miryalaguda.

గృహజ్యోతి కార్డులు రెండు, గ్రోసరి కార్డులు రెండు లిక్కర్ రెండు కార్డులు పోయినవి

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం పెద్దవూర మండలం పెద్దగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న గూడెం గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ కమతం చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్మీ నంబర్ 14620557 ఎఫ్.కమతం చంద్రారెడ్డి ఆర్మీ, జేసీ 211701ఏ,లకు సంబంధించిన గృహజ్యోతి కార్డులు రెండు,గ్రోసరి కార్డులు రెండు,లిక్కర్ కార్డు రెండు ఈ నెల 30 న హాలియా నుంచి పెద్దగూడెం బైక్‌పై వస్తుండగా జేబులో నుండి పర్సు కింద పడిపోయింది. పర్సులో పైన తెలిపిన కార్డులు కూడా వున్నాయి. పర్సు దొరికినవారు 6309509891 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించగలరు.ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

PUBLIC NOTICE

All the public in general are here by informed that one **Sri Potharaju Roshaiah, S/o.Venkaiah,R/o. Malipuram Village of Tirumalagiri Mandal** proposing to mortgage his / her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If any body has got any objection or claim /charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 4-105/1 (PTIN No. 1247201138) to an extent of 151.66 Sq. Yards equivalent to 126.80 Sq.Meters having A.C. Sheet Plinth area 180 Sft situated at Malipuram Gram panchayat of Malipuram Village of Tirumalagiri Mandal, Suryapet District and bounded by :-
North : 18 Feet Road
South : House of Potharaju Roshaiah
East : House of Potharaju Yadagiri
West : House of Potharaju Roshaiah

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి తుంగతుర్తి కోర్టు నందు
ఓ.యస్.నెం.2/2021

బిట్వీన్:
చింతల స్వరూప ....వాది
మరియు
సూరినేని పాపారావు @ చిన్నపాపయ్య మరియు ఇతరులు ....ప్రతివాదులు

To,
ది1. సూరినేని పాపారావు @ చిన్నపాపయ్య తండ్రి: వెంకటయ్య,వయస్సు:83 సం॥లు, వృత్తి: వ్యవసాయం.
ది2. సూరినేని సుగుణమ్మ భర్త: పాపారావు @ చిన్నపాపయ్య,వయస్సు:80 సం॥లు, వృత్తి: వ్యవసాయం.
ఇరువురి నివాసం చిన్ననెమిల గ్రామం, మద్దిరాల మండలం, సూర్యాపేట జిల్లా.

సమన్సు :

పైన తెలిపిన వాది మీ మీద వేసిన దావా నందు కోర్టు నుండి పలుమార్లు సమన్సు పంపనైనది. అట్టి సమన్సు మీకు ముట్టనం దున వాది మీ మీద వేసిన దావా పైన తెలిపిన కోర్టు నందు ది.23.07.2024 న కేసు వాయిదా కలదు. ఆ రోజున మీరు ప్రత్యక్షంగా కాని మీ వకీలు ద్వారా కాని పైన తెలిపిన కోర్టు నందు ఉదయం గం॥ 10.30 ని॥ల తరువాత కోర్టునందు హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షంగా తీర్మానించ బడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
నాయిని రాంమనోహర్‌రావు
B.Com.,LL.B.
షేక్ తాజు M.A.,LL.B.
అడ్వకేట్స్,సూర్యాపేట.

చిట్యాల రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల రైల్వే స్టేషన్ లో నారాయణాద్రి, జన్మభూమి, శబరి, డెల్టా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని, హైదరాబాద్ వెళ్లేందుకు లోకల్ ట్రైన్లు నడపాలని బుధవారం చిట్యాల రైల్వే స్టేషన్ కు వచ్చిన గుంటూరు డీఆర్ఎం ఎం రామకృష్ణ కు బీజేపీ జిల్లా నాయకులు చికిలంమెట్ల అశోక్ వినతిపత్రం అందజేశారు. ,ఉరుమడ్ల రోడ్డులో ఉన్న రైల్వే గేట్ ను తొలగించి ఫ్లైఓవర్ బ్రిడ్జి ని నిర్మించాలని, హైవే రోడ్డు నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే రోడ్డు వెంట వీధిలైట్లు వేయాలని, సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండమల్ల రాములు, దాసరి వెంకటేశ్వర్లు, బొప్పని హరిబాబు, చెరుకూరి బాలకృష్ణ ,నలావత్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.